


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 22-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 11 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## 2050 నాటికి ప్రపంచంలోనే
# శక్తివంతమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

- ప్రముఖ కంపెనీల సందర్శన.. ప్రతినిధులతో భేటీలు
- చైనా పర్యటనలో ఐటీ మంత్రి బిజీ బిజీ
- షేన్‌జెన్ కేంద్రంగా ప్రముఖులతో సమావేశాలు



విజయవాడ : అభివృద్ధి, ఆ అంటే ఆంధ్రప్రదేశ్ ఇదే నినాదాన్ని ఐటీ, పంచాయతీరాజ్‌శాఖల మంత్రి నారాలోకేష్ తన చైనా పర్యటనలో ఉపయోగించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశాలకు అందిన ప్రత్యేక ఆహ్వానం మేరకు చైనా వెళ్లిన మంత్రి ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించారు. మరికొన్ని కంపెనీలు ఏపీకి వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. శుక్రవారం ఉదయం షేన్ జెన్ లో ఉన్న తయారీలో 550 పేటెంట్స్ కలిగి, ప్రపంచంలోనే అతి పెద్ద కంపెనీ అయిన ఎవరీ అధికారుల బృందంతో కలిసి సందర్శించారు. మంత్రి నారా లోకేష్. ఈ సందర్భంగా ఎవరీ కంపెనీ చైర్మన్ చార్లెస్ తో భేటీ అయిన మంత్రి నారా లోకేష్ ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. అన్ని రకాల ఎలక్ట్రానిక్స్ రాష్ట్రంలోనే తయారీ జరగాలి అని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ కి వచ్చి పెట్టుబడులు పెట్టాలి అని ఎవరీ కంపెనీ చైర్మన్‌కు ఆహ్వానం పలికారు మంత్రి. ఆంధ్రప్రదేశ్ విజన్ తమకు నచ్చిందని, త్వరలోనే కంపెనీ బృందం రాష్ట్రంలో పర్యటించి అక్కడ ఉన్న పరిస్థితులు అంచనా వేసుకొని పెట్టుబడి పెట్టే అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఎవరీ కంపెనీ చైర్మన్ చార్లెస్ తెలిపారు.

**షేన్ జెన్‌లో కీలక భేటీలు**

ఐటీ మంత్రి నారా లోకేష్ షేన్ జెన్‌లో వివిధ సంస్థలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యల గురించి మంత్రి నారా లోకేష్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఎలక్ట్రానిక్స్ రంగం తరువాయి 2లో..

## డిసెంబర్ 31 తర్వాత పాత డెబిట్ కార్డులు చెల్లవు

- ఈఎంవి చిప్ ఆధారిత కార్డులతో పూర్తి భద్రత



న్యూఢిల్లీ : చిప్ ఆధారిత డెబిట్, క్రెడిట్ కార్డులకు అప్‌గ్రేడ్ కావాలని బ్యాంకులు పంపుతున్న మెసేజ్‌లను పట్టించుకోకుంటే ఖాతాదారులకు కష్టాలు తప్పవు. డిసెంబర్ 31 తర్వాత పాత డెబిట్ కార్డులు చెల్లవని ఆర్‌బీఐ ఆదేశాలకు అనుగుణంగా బ్యాంకులు స్పష్టం చేస్తున్నాయి. ఈలోగా పాత డెబిట్, క్రెడిట్ కార్డుల స్థానంలో చిప్ ఆధారిత కార్డులు పొందాలని బ్యాంకులు స్పష్టం చేస్తున్నాయి. డెబిట్, క్రెడిట్ కార్డులను హ్యాక్ చేయడం, క్లోనింగ్ ద్వారా ప్రజల తరువాయి 2లో..

## తెలంగాణ ఎన్నికల సంయుక్త ప్రధానాధికారిగా ఆమ్రపాలి



హైదరాబాద్: రాష్ట్ర ఎన్నికల సంయుక్త ప్రధానాధికారిగా ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి కాటాని చీఫ్ ఎలక్షన్ కమిషన్ నియమించింది. రాష్ట్రంలో ఎన్నికలు జరగనుండటంతో.. మరో ఐఏఎస్ అధికారిని నియమిస్తూ.. కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఐటీ సంబంధిత అంశాలను ఆమ్రపాలి పర్యవేక్షించనున్నారు. ప్రస్తుతం ఆమ్రపాలి.. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అంతకుముందు, వరంగల్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు తక్కువ సమయం ఉండడంతో ఉన్నతాధికారుల నియామకం అవసరమైంది.

ఇంట్లోనే దెయ్యం, ఆ తరువాయి 2లో..

## గణేశ్ నిమజ్జనానికి
# 2100 మంది పోలీసులతో భద్రత

- ఊరేగింపు జరిగే మార్గాల్లో ఆర్టీసీ బస్సులకు అనుమతి లేదు
- నిమజ్జనం కోసం 38 క్రేన్లు ఏర్పాటు


ఫైల్ ఫోటో

హైదరాబాద్: ఈ నెల 23న జరిగే గణేశ్ నిమజ్జనానికి పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ నగర అడిషనల్ సీపీ అనిల్‌కుమార్ తెలిపారు. ఇద్దరు డీసీపీలు, నలుగురు అదనపు డీసీపీలు బందోబస్తును పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. బందోబస్తు విధుల్లో 2100 పోలీసులు పాల్గొంటారని తెలిపారు. గణేశ్ నిమజ్జనం కోసం 38 క్రేన్లు ఏర్పాటు చేశామని, ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం 10 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసిట్లు సీపీ వెల్లడించారు. నిమజ్జనం సమయంలో వాహనాలకు ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్‌లో అనుమతి లేదన్నారు. ఊరేగింపు జరిగే మార్గాల్లో ఆర్టీసీ బస్సులకు అనుమతి లేదని తెలిపారు. ప్రైవేటు బస్సులకు ఈ నెల తరువాయి 2లో..

## రాజమహేంద్రవరంలో
## బీసీ గర్జన పేరిట భారీ బహిరంగసభ



కాకినాడ: రాష్ట్రాన్ని మోసం చేసిన భాజపాను ప్రజలు ఎలా నమ్మాలని ఆంధ్రప్రదేశ్ తెదేపా అధ్యక్షుడు, మంత్రి కళా వెంకట్రావు ప్రశ్నించారు. ఆ పార్టీకి కేంద్రంలో తప్ప రాష్ట్రంలో ఎక్కడా ఉనికి లేదన్నారు. భాజపాకు ఓట్లేస్తే వృథా ప్రయాసేనని వ్యాఖ్యానించారు. తూర్పుగోదావరి జిల్లా తెదేపా సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం కాకినాడలో జరిగింది. ఈ సందర్భంగా కళా వెంకట్రావు మాట్లాడుతూ.. అక్టోబరు నెలాఖరున తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో బీసీ గర్జన పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

**అందుకే భాజపాను దూరం పెట్టాం: చినరాజప్ప**

ఏపీలో కమలం వాడిపోయే దశకు చేరుకుందని హోంమంత్రి చినరాజప్ప అన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసినందుకే భాజపాను తాము దూరం పెట్టామన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ చంద్రబాబు నేతృత్వంలో తెదేపా జెండా రెపరెపలాడటం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. తెదేపా జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లాకు చెందిన తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

## శ్రీవారికి వైభవంగా చక్రస్నానం



తిరుమల : తిరుమలేశుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా పుష్కరిణిలో శ్రీవారికి చక్రస్నాన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేకువ జామున శ్రీవారి ఆలయం నుంచి శ్రీదేవి, భూదేవి సమేత మళయప్ప స్వామి వారు వరాహ పుష్కరిణి చెంతకు ఊరేగింపుగా చేరుకున్నారు. అక్కడ ఉత్సవమూర్తులకు, చక్రతాళ్వారుకు అభిషేకాలు, స్నపన తిరుమంజనం ప్రక్రియను అర్చకులు వేడుకగా నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణల నడుమ పెద్దజీయర్ సమక్షంలో అర్చకులు చక్రతాళ్వారుకు పుష్కర స్నానం చేయించారు. ఈ సమయంలో వేలాది మంది భక్తులు గోవింద నామస్మరణలతో పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ రాత్రి శ్రీవారి ఆలయంలో నిర్వహించే ధ్వజావరోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగియనున్నాయి.

## సాంకేతిక వినియోగంతో జ్ఞాపకశక్తిని కొల్పోతున్న యువత

- ప్రస్తుత విద్యా వ్యవస్థలో మార్పులు రావాలి

ప్రపంచ అల్జీమర్స్ డే-2018 అవగాహన వేడుకలో గవర్నర్ నరసింహన్

హైదరాబాద్: సాంకేతిక వినియోగం పెరిగి పోవడంతో యువత జ్ఞాపకశక్తిని కొల్పోతోందని తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ ఆవేదన వ్యక్తం చేశారు. బుల్లితెర, కంప్యూటర్ కారణంగా మానవ సంబంధాలతో పాటు కుటుంబాల మధ్య ప్రేమానురాగాలు తగ్గిపోతున్నాయన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ, నైట్ ఎంజిల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తరువాయి 2లో..

# రొట్టెల పండుగకు హాజరుకానున్న పవన్

నెల్లూరు: జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రొట్టెల పండుగకు హాజరుకానున్నారు. ఈమేరకు ఆయన ఈనెల 22న రాత్రి నెల్లూరుకు చేరుకోనున్నారు. రాత్రి నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో బస చేసి 23వ తేదీ ఉదయం తరువాయి 2లో..

## అభివృద్ధి కావాలా....?
# అవినీతి కావాలా....?

- ఆంధ్ర ప్రజలు తేల్చుకోవలసిన సమయం ఆసన్నమైంది
- రాష్ట్ర భాజపా అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ



గాజువాక: అభివృద్ధి కావాలా? అవినీతి కావాలా? అరాచకం కావాలానేది రానున్న ఎన్నికలలో ఆంధ్ర ప్రజలు తేల్చుకొన వలసిన అవశ్యకత ఏర్పడిం దని రాష్ట్ర భాజపా అధ్యక్షులు కన్నాలక్ష్మీనా రాయణ స్పష్టం చేసారు.

రాష్ట్ర భాజపా అధ్యక్షత బాధ్యతలు తీసుకున్న కన్నా లక్ష్మీనారా యణ తొలిసారిగా శుక్రవారం విశాఖ విచ్చేసిన సంధర్భంగా విమానాశ్రయంలో భాజపా శ్రేణు లు ఘనస్వాగతం పలికారు. అనంతరం గాజువాక భాజపా అధ్వర్యంలో గాజువాక కూర్మన్న పాలెం జం. శ్రీనగర్‌మీదుగా గాజువాక షీలానగర్, ఎన్ఏడి జం. ఊర్వశిజంక్షన్, అక్కయ్యపాలెం, మహారాణి పార్లర్ మీదుగా నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. కూర్మన్నపాలెంలో ప్రచారరథంపై ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం పై ఘాటు విమర్శలు చేసారు. అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్లు అభివృద్ధికోసం రాష్ట్రానికి కేంద్రం విడుదల చేసిన సొమ్మును రాష్ట్ర ముఖ్యమంత్రి చంబ్రాబు నాయుడు తన ఇష్టం వచ్చినట్లు ఖర్చుచేసి అవినీతికి పాల్పడుతున్నాడని ద్వజమెత్తారు. జాతీయ ప్రయోజానాలు కల్గిన ప్రోజెక్ట్ కోసం కోట్లాది రూపాయలను కేంద్రం అందిస్తున్నప్పటికీ తెదేపా ప్రభుత్వమే పోలవరాన్ని నిర్మిస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం దారుణ మన్నారు. జన్మభూమి కమిటీ పేరుతో తెలుగు తమ్ముళ్ళు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికలలో భాజపాకు తిరుగులేని మెజార్టీ వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో భాజాపా ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, నగర భాజాపా అధ్యక్షులు నాగేంద్ర, నాయకులు ఎఎన్ఎంరాజా, కొణతాల శ్రీనివాసరావు, రాపేటి నారాయణ, శంకరరావు, వెంకటేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








పేదల పెన్నేది కీశే తెన్నేటి విశ్వనాథం 123 వ జయంతి వేడుకలు 39వ వార్డ్ తెన్నేటి నగర్ తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సేవా సంఘము పార్క్ లో ఆయన విగ్రహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన GVMC కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి సనపల వర్రపసాద్ మరియు తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు నంబాల్లా ఈశ్వర రావు పాల్గొని తెన్నేటి నగర్ పార్క్ లో గల తెన్నేటి విశ్వనాథం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖ ఉక్కు నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. తన సొంత ఆస్తిని నిరుపేదలకు పంపిణీ చేసారని తెలిపారు ఆదే విధంగా తన భూమిని తెన్నేటి నగర్ ప్రాంత ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయటం వల్లనే తెన్నేటి నగర్‌గా పేరు పొందిందని తెలిపారు.



**అనంతగిరి మండలంలో గుమ్మకోట పంచాయతీ చిప్పపల్లి గ్రామంలో 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించి ఇప్పటికీ పూర్తి చేయలేదని గ్రామస్తులు గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కాళి బిందెలతో నిరసన కార్యాక్రమాలు చేపట్టారు ఈకార్యాక్రమంలో గిరిజన సంఘం నాయకులు మొసియ కొండలరావు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు**

## తగరపువలస అంబేద్కర్ కూడలిలో రాస్తారోకో



భీమునిపట్నం : తగరపువలస లో మిర్యాలగూడ లో ఇటీవల జరిగిన ప్రణయ్ హత్యను నిరసిస్తూ హత్యచేయించిన మారుతీరావును ఉరితీయాలని దళిత సంఘాల ఆద్వర్యం లో తగరపువలస అంబేద్కర్ కూడలి లో రస్తారోకో నిర్వహించి మానవహారం చేశారు. ఉత్తరాంధ్ర దళిత సంఘం నేత బాగం .గోపాలరావు మాట్లాడుతూ బారతదేశం లో రోజు రోజు కు పరువు హత్యలు పెరుగుతున్నాయని ఎస్.సి.ల పై దాడులు కూడా ఎక్కవ అవుతున్నాయని ఎస్.సి.ఎస్.టి చట్టాలను కటిణతరం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డ్ మాజీ కౌన్సిలర్ జి.వి.రమణ,ప్రవీన్,శ్రీనివాసరావు, కుల వివక్ష పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు బాగం లక్ష్మి, అంబేద్కర్ సంఘం అద్యక్షులు బోని సన్నిబాబు,బాగం.కృష్ణ ,బోని ఆనంద్ ,నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సిఎం కప్ పోటిలు ప్రారంభం

భీమునిపట్నం : స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్ గ్రౌండ్ లో భీమిలి మండలం లో వున్న అండర్ 14,17 విబాగంలో వున్న హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు టేన్నికోయాట్ ,వాలీబాల్ ,కబాడీ, కోకో,త్రో బాల్ ,హ్యాండ్ బాల్,అత్లిటిక్ పోటీలకు నాలుగు రోజులు పాటు జరుగుతాయని తాళ్ళవలస జడ్ పి హై స్కూల్ పి.ఈ.టి స్పోర్ట్సు ఇన్‌ఛార్జ్ జాన్ రభీ తెలిపారు. బాలికలు సెయింట్ ఆన్స స్కూల్ గ్రౌండ్ లో 22 శనివారం 23 ఆదివారం బాలికలకు ఉడా మినీ స్టేడియం లో బాలురులకు 24,25 తేదిలలో జరుగుతాయని అన్నారు.

## బీజేపీ బహిరంగ సభ వాయిదా

కొయ్యూరు : ఈ నెల 22న శనివారం జరగవలసిన బిజెపి పార్టీ బహిరంగ సభ వాయిదా పడిందని బిజెపి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు లోకులగాంధీ బిజెపి మండలాధ్యక్షుడు కాకారాపల్లి సుబ్రహ్మణ్యంలు ఒక ప్రకటనలో తెలిపారు. తుపాన్ కారణంగా వాయిదా పడిన ఈ బహిరంగ సభ అక్టోబర్ 1, 2 వారాల్లో నిర్వహిస్తామని వారు అన్నారు.

## సీఆర్పీఎఫ్, బిఎస్ఎఫ్ ఉద్యోగాల కోసం 23న నమూనా పరీక్ష

కొయ్యూరు : సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్ ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసు కున్న కొయ్యూరు, మంప కేడిపేట పరిధి యువకుల కోసం నమూనా పరీక్ష 23న ఆది వారం నిర్వహిస్తున్నట్లు కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్, ఎస్సై రుక్మంగధరావులు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో నమూనా పరీక్ష నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారితో పాటు దరఖాస్తు చేయనివారు కూడా ఆదివారం కొయ్యూరు పోలీసు స్టేషన్‌లో తమని కలవాలని వారు తెలిపారు. నమూనా పరీక్షలో ఉత్తీర్ణత పొందిన యువకులను తీసుకు వెళ్లి ఇంకా తర్ఫీదు ఇప్పిస్తామని వారు తెలిపారు. కావున యువత ఇటువంటి మంచి సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

# ఏరియా ఆసుపత్రిలో ఆధునిక సేవలు


### ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభించిన మంత్రి

నర్సీపట్నం : నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో పలు ఆధునిక సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. శుక్రవారం ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ అవుట్ పేషెంట్ విభాగాన్ని, ఎస్ఎన్‌సియు కేంద్రం, సౌర విద్యుత్ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి అయ్యన్న మాట్లాడుతూ విశాఖపట్నం ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన నిపుణులైె వైద్యులు వచ్చి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. హృద్రోగ న్యూరాలజీ విభాగాలలో తనిఖీలు చేసి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అవసరమైనవారికి ఎన్టీఆర్ వైద్య సేవ క్రింద శస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తారని వెల్లడించారు. క్లినిక్ ఇన్ సోర్సింగ్ ఆఫ్ స్పెషలిస్ట్ కింద ఈ చికిత్సలు ఉంటాయన్నారు. ఇటువంటి ఏర్పాటు ప్రస్తుతం రాజమండ్రిలో మాత్రమే ఉందని ఇప్పుడు నర్సీపట్నంలో కూడా ప్రారంభినట్లు చెప్పారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రం (ఎస్. ఎన్. సి. యు)లో పది నెలల లోపు పిల్లలకు అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు వీలుగా అధునాతన సామగ్రిని సమకూర్చినట్లు మంత్రి అయ్యన్న తెలిపారు. ప్రస్తుతం ఉన్న పిల్లల వార్డులోనే ఈ ఆధునిక వార్డును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా ఆసుపత్రి అవసరాలకు రూ.75 లక్షలు ఖర్చు తో నిర్మించిన ప్రత్యేక 120 కెవి సౌర విద్యుత్ వ్యవస్థను మంత్రి ప్రారంభించారు, దీనిని థింక్ ఎనర్జీ సంస్థ ద్వారా రూపొందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, ఆసుపత్రి సూపరింటెంటెంట్ సుధాశారదా, ఎంపిపి సుకల రమణమ్మ, వైద్యులు పాల్గొన్నారు.



**సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభిస్తున్న మంత్రి అయ్యన్న**

**సౌర విద్యుత్ విభాగాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం**



# స్వయంభూ విఘ్నేశ్వరుడు దేవాలయంలో తిరువీధి ఉత్సవం



చోడవరం : రాష్ట్రంలో రెండోకాణిపాకంగా ప్రసిద్ధిగాంచిన స్వయంభూ విఘ్నేశ్వరుడు దేవా లయంలో వినాయకుడిని తొమ్మిదొవ రోజు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉద యం శ్రీగణపతి హోమం పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, నీరాజనం అనంతరం ఉదయం ఎనిమిది గంటలకు తిరువీధి ఉత్సవం జరిగింది. సాయం త్రం స్వామివారికి పూలంగిసేవ విసేస పుష్పార్చన మరియు ఏడు గంటలకు పట్టణపురోహితులు వేదపండితులు ఘనాపాఠీలు అర్చక బృందం ఆధ్వర్యంలో చతుర్వేదా పారాయణ నీరాజనమంత్ర పుష్పము అనంతరం విచ్చేసిన భక్తులకు శాసనసభ్యులు కె .ఎస్ .ఎన్.ఎస్ .రాజు.సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ గూనూరు మల్లునాయుడు,ఎంపీపీ కొండతల్లి జడ్పీటిసి మత్స్యరాజు మరియు భక్తులు ,వేదపండితుల ఆశీర్వచనం పొందారు అనంతరం ప్రజా ప్రతినిధులు దేవస్థానం ప్రాధానార్చకులు గణేష్ బాలగణపతి సంఘం సౌజన్యంతో వేద పండితులుకు సత్కారం జరిగినది ఊరేగింపు కార్యక్రమంలో ప్రముకుల సహకారంతో పలు సౌస్కృతిక కార్యక్రమాలు జాన పదనృత్య గీతాలతో తాళమేళాలతో స్వయంభు విగ్నేశ్వరుడు ఊరేగింపులో వేలాది మంది భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చివరిగా ముప్పైవతేది ఆదివారం మధ్యాహ్నం పన్నెండు గంటలకు అన్నసమారాధనా కార్యక్రమం దేవస్థానం ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు రాజు ఫారెస్ట్ రేంజర్ బిర్లంగి కార్యనిర్వహణ అధికారి ఎస్ వీ .వీ సత్యనారాయణ మరియు భక్తుల ప్రోత్సహంతో ప్రదానార్చుకులు కొడమంచిలి గణేషు స్వామివారికి నైవేద్యంగా చేసిన ప్రసాదాన్ని ఈఅన్నప్రసాదంలో కలపడంతో ఈ ప్రసాదాన్ని భక్తులు స్వీకరించడంతో ఋణబాధలుతీరి ఆయురారోగ్య భోగభాగ్యాలతో ఉంటారని ప్రదానార్చుకులు ప్రజలకు తెలిపారు.



**మొదటి పేజీ తరువాయి**

## 2050 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

శరవేగంగా అభివ ృద్ధి చెందుతోందని, డిజైన్ టూ డెత్ మోడల్ లో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.100 పారిశ్రామిక నగరాలు ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్లాస్టిక్స్,బ్యాటరీ తయారీ,పిసిబి,ఛార్జర్లు అన్ని ఏపీలోనే తయారు అయ్యేలా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాయితీలు కల్పిస్తూ, ఫ్రెండ్లీ పాలసీలు తీసుకొచ్చామని చెప్పారు. కంపెనీల ఏర్పాటు కి కావాల్సిన మౌలిక వసతులు,24 గంటల విద్యుత్ ఇస్తున్నామని, వేస్ట్ ట్రీట్మెంట్ కూడా ఒక సర్వీస్ లా ప్రభుత్వమే ఏర్పాటు చెయ్యబోతుందని ప్రతినిధులకు మంత్రి వివరించారు. ప్రయాణాలకు, ఎగుమతులు, దిగుమతులకు వీలుగా ఎయిర్ పోర్టులు,పోర్టులు సిద్ధంగా ఉన్నాయని, మరికొన్ని పోర్టులు,పోర్టులు నిర్మిస్తున్నామని చెప్పారు. త్వరలోనే హాంకాంగ్ నుండి తిరుపతి కి డైరెక్ట్ ఫ్లైట్ ఏర్పాటు చేస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ కి వచ్చి క్లస్టర్లు చూసిన తరువాత పెట్టుబడి పెట్టే విషయంపై నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ భేటీకి ఏఏసి టెక్నాలజీస్ వైస్ ప్రెసిడెంట్ కిమ్ చుల్ బొమిన్ ఎలక్ట్రానిక్స్ అసిస్టెంట్ ప్రెసిడెంట్ జింజర్ సూ డబ్ల్యూయూఎస్ ప్రింటెడ్ సర్క్యూట్ కంపెనీ ప్రెసిడెంట్ క్రిస్ వూ ఎస్జిసి కంపెనీ ఛైర్మన్ మార్క్ జాంగ్, ఎస్వై టెక్ డైరెక్టర్ చెన్ హాజరయ్యారు. ఏపీ గురించి మంత్రి లోకేష్ చెప్పినవన్నీ విన్న ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.

**వివో ఏపీకి రావాలి..**

ఎలక్ట్రానిక్స్, మొబైల్స్ తయారీలో పేరుగాంచిన వివో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని కంపెనీ ప్రెసిడెంట్ షేన్ వెయ్‌ని మంత్రి నారా లోకేష్ కోరారు. షేన్‌జెన్‌లో వివో ప్రెసిడెంట్‌ను కలిసిన మంత్రి వివో తో పాటు వివో సప్లైయర్స్ ని కూడా రాష్ట్రానికి తీసుకురావాలని కోరారు.

**టార్గెట్ 2022..2029..2050 : ఐటీ మంత్రి నారా లోకేష్**

ఆంధ్రప్రదేశ్ 2022 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన మొదటి మూడు రాష్ట్రాల్లో ఒక్కటి గానూ,2029 దేశంలో నెంబర్ వన్ స్థానంలోనూ, 2050 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన రాష్ట్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఏపీ ఐటీ, పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇండియన్ సెల్యూలర్, ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వర్క్ షాప్ లో మంత్రి నారా లోకేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అనువైన పరిస్థితులపై మంత్రి ప్రెజెంటేషన్ ఇచ్చారు. కొత్త రాష్ట్రంగా ఏర్పడిన నాలుగేళ్లలోనే సమస్యలను అధిగమించి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం 12 శాతం వృద్ధి సాధించామని, 15 శాతం వృద్ధికి చేరుకుంటామన్నారు. బెంగళూరు, చెన్నై, విశాఖపట్నం కారిడార్లను వ్యూహాత్మకంగా వినియోగించుకుంటూ పారిశ్రామిక, ఐటీ రంగాలలో అభివ ృద్ధి సాధిస్తున్నామన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో 2 లక్షల ఉద్యోగాలు కల్పించాలి అని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

కంపెనీలకు కావాల్సిన మానవవనరులు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. యువతీయువకులకు కంపెనీలలో మెరుగైన విధంగా విధులు నిర్వర్తించేలా శిక్షణ ఇస్తామని చెప్పారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచామని చెప్పారు. కంపెనీలు ఏర్పాటు చేయాలనుకునేవారికి కేవలం 21 రోజుల్లోనే మీకు కావాల్సిన అన్ని అనుమతులు ఇస్తామని, 8 నెలల్లో కంపెనీ ఏర్పాటు కు కావాల్సిన పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. మూడున్నరేళ్లలో ఆటోమొబైల్ రంగంలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 80 శాతం ఆంధ్రప్రదేశ్ కు వచ్చాయని, ఇదే తమ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహానికి నిదర్శనమన్నారు. సమావేశంలో ఐటీ సెక్రెటరీ విజయానంద్, ఇండియన్ సెల్యూలర్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ మహీంద్రో, ఎలక్ట్రానిక్స్ సీఈఓ భాస్కర్ రెడ్డి, చైనా లోని వివిధ మొబైల్, ఎలక్ట్రానిక్స్,విడి భాగాల తయారీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31 తర్వాత పాత డెబిట్ కార్డులు చెల్లవు

సొమ్మును స్వాహా చేస్తున్న ఘటనలు పెరుగుతుండటంతో వినియోగ దారుల సొమ్ముకు భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఆర్‌బీఐ చిప్ ఆధారిత కార్డులను ప్రవేశపెట్టాలని బ్యాంకులను ఆదేశించింది. ప్రస్తుతం వాడుతున్న మాగ్నెటిక్? స్ట్రిప్ కార్డుల స్థానంలో ఈఎంవి చిప్ ఆధారిత కార్డులు పొందాలని ఆర్‌బీఐ ఆదేశాలకు అనుగుణంగా బ్యాంకులు కస్టమర్లను కోరుతున్నాయి. ఈఎంవి చిప్ ఆధారిత డెబిట్, క్రెడిట్ కార్డులు జనవరి 2016 నుంచి వినియోగంలో ఉన్నాయి. 2016 జనవరి 31 తర్వాత కొత్తగా ఖాతాలు తెరిచే కస్టమర్లకు చిప్ ఆధారిత కార్డులే అందించాలని ఆర్‌బీఐ బ్యాంకులు విస్పష్టంగా సూచించింది. మాగ్నెటిక్ స్ట్రిప్ కార్డులతో పోలిస్తే ఈఎంవి చిప్ ఆధారిత డెబిట్, క్రెడిట్ కార్డులు పూర్తి భద్రతతో కూడుకున్నవి.

## తెలంగాణ ఎన్నికల సంయుక్త ప్రధానాధికారిగా ఆమ్రపాలి

భయంతోనే సాహసం చేయలేదు: కలెక్టర్ ఆమ్రపాలి ఓటర్ల నమోదు, ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లను పర్యవేక్షణలో.. ఇప్పటికే ఉన్న అధికారులపై పని ఒత్తిడి పెరిగింది. దీంతో.. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి రజత్ కుమార్ కు మరో ఇద్దరు అధికారులను సహాయకులుగా నియమించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇప్పటికే జ్యోతి బుద్ధ ప్రకాష్ ను ఎన్నికల అదనపు అధికారిగా నియమించింది. తాజాగా ఐఏఎస్ ఆఫీసర్ ఆమ్రపాలిని జాయింట్ సీఈఓగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది కేంద్ర ఎన్నికల సంఘం.

## గణేశ్ నిమజ్జనానికి 2100 మంది పోలీసులతో భద్రత

23న తేదీ నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు వరకు అనుమతి లేదన్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

## రొట్టెల పండుగకు హాజరుకానున్న పవన్

బారాషాహిద్ దర్గాను దర్శించనున్నారు. అనంతరం జనసేన పార్టీ 2019 ఎన్నికల్లో గెలుపొందేందుకు స్వర్ణాల చెరువులో తమ పార్టీ ముఖ్యనేతల ద్వారా గెలుపు రొట్టె పట్టుకోనున్నారు. ఆయా కార్యక్రమాల అనంతరం నెల్లూరు చిల్డ్రన్స్‌పార్కు రోడ్డు, అపోలో ఆసుపత్రి సమీపంలోని జెట్టి శేషారెడ్డి భవన్‌లో జిల్లాలోని జనసేన ముఖ్యనేతలు కేవలం ఎంపిక చేసిన 50 మందితో సమీక్ష నిర్వహించనున్నారు. ఆ తర్వాత విద్యార్థి, యువత, రైతులతో సమావేశమై ముఖాముఖి మాట్లాడనున్నారు. పవన్‌కళ్యాణ్ నెల్లూరుకు రావడాన్ని పార్టీ ముఖ్యనేతలు ఖరారు చేశారు. ఆయన టూర్ షెడ్యూల్ మాత్రం ఇంకా ఖరారు చేయలేదు. శుక్రవారం సాయంత్రానికి ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## సాంకేతిక వినియోగంతో జ్ఞాపకశక్తిని కోల్పోతున్న యువత

హైటెక్ సిటీ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రపంచ అల్జీమర్స్ డే-2018 అవగాహన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు ఆయన సతీమణి విమల నరసింహన్, రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ విభాగం కార్యదర్శి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అల్జీమర్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అల్జీమర్ అవర్‌థన్ వాక్‌ను గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రస్తుతం పాఠశాల విద్యార్థులు ప్రార్థన చేయలేకపోతున్నారని... ప్రార్థన చేసేందుకు కూడా ఐ ప్యాడ్‌లు వినియోగించడం బాధాకమరన్నారు. గతంలో విద్యార్థులకు వేదాలు కంఠస్థం వచ్చేవని ... కానీ ఇప్పుడు కనీసం తమ సొంత ఫోన్ నెంబర్ సైతం చెప్పలేని స్థితిలో ఉన్నారని విచారం వ్యక్తం చేశారు. అభివృద్ధి లేని సాంకేతికత వ్యర్థమన్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని గవర్నర్ అభిప్రాయపడ్డారు.

# వారం రోజుల్లో నాట్లు వేస్తాం

తూర్పుగోదావరి : జిల్లా పిఠాపురం నియోజకవర్గం కొత్తపల్లి మండలం రమణక్కపేట గ్రామంలో ఎస్సి జడ్ పోరాట కమిటీ ఏర్పాటు చేసిన సమావేశానికి పార్టీలకతీతంగా సిపిఐ సిపిఎం వైఎస్ఆర్ సిపి జనసేన మద్దతు తెలిపాయి ఆరోజు ప్రభుత్వం ఈ కార్యక్రమానికి హాజరవడానికి వచ్చిన జిల్లా రైతు కూలీ సంఘం అధ్యక్షులు తిరునాగేశ్వరం మార్గంమధ్యలో అరెస్టు చేశారు ఆనాటి ప్రభుత్వం నామమాత్రంగా ఖరీదు కట్టే ప్రజల దగ్గర నుండి బలవంతంగా భూములు లాక్ ఉందని ఈ నాటి ముఖ్యమంత్రి 2012లో ఏరువాక కార్యక్రమంలో ఎస్సి జడ్ భూములను ఎవరి భూములు వారిని దున్నుకో పోలీసు వారు వస్తే తరిమి కొట్టమని చెప్పారని తెలిపారు తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన తర్వాత ఎవరి భూములు వారికి ఇచ్చేస్తామని ప్రకటించిన చంద్రబాబు నాయుడు గారు రోజు అదే పోలీసువారి తో రైతులను అరెస్టు చేస్తున్నారని ఇది ఎక్కడ నాయం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వారం రోజుల్లో మా భూమి లో నాట్లు వేస్తామని మా భూములు మా సొంతం చేసుకునే వరకు ఈ పోరాటం ఆగదని తెలిపారుఎస్సి జడ్ పోరాట కమిటీ ఈ సమావేశానికి జనసేన పార్టీ తరపున తేలగం శెట్టి వెంకటేశ్వరరావు, చల్లా లక్ష్మి, వై ఎస్ ఆర్ సి పి మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్, జ్యోతి ల అబ్బులు, వి నారాయణరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి శేషుబాబు, విను మల్ల సుబ్బారెడ్డి, ఎస్సీ పోరాట కమిటీ అధ్యక్షుడు నారాయణ రైతులు తదితరులు పాల్గొన్నారు

# రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు స్పెషల్ శానిటైజేషన్ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి

## - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : జివియంసి పరిధిలోని అన్ని గృహాలకు శని, ఆదివారాలలో నిర్వహించనున్న స్పెషల్ శానిటైజేషన్ కార్యక్రమంలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, సభ్యులు భాగస్వాములు కావాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్‌తో స్వచ్ఛ సర్వేక్షన్ 2019 నిబంధనలు, డెంగూ, సీజనల్ వ్యాధులపై నిర్వహించనున్న స్పెషల్ శానిటైజేషన్ కార్యక్రమాలపై శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు వారి యొక్క వివరాలను జివియంసి వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఆయా కాలనీలకు సంబంధించిన సమస్యలను జివియంసి దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా స్వచ్ఛసర్వేక్షణ్ రూల్స్ 2019 ని ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. అదేవిధంగా డెంగ్యూ, సీజనల్ వ్యాధులు, దోమల నివారణకోసం శని, ఆదివారం నిర్వహించే స్పెషల్ శానిటైజేషన్ కార్యక్రమంలో పాల్గొని మలేరియా ప్రత్యేక బృందాలకు సహకరించి ప్రజలను, కాలనీవాసులను చైతన్యవం తం చేయాలని పేర్కొన్నారు. ప్రజలు, జివియంసి కలసి పనిచేయడం ద్వారా స్వచ్ఛత- ఆరోగ్యం సాధించవచ్చునని అభిలషించారు.

కార్యక్రమానికి సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్ స్వాగతం పలుకుతూ వివరాలు తెలిపారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి, ఏపి పెర్వాజ్ కన్వీనర్ ఉదయ్‌షిర్మాణి, అందరు ఆర్.డబ్ల్యు.ఏలు, ఏ.యం.ఓ.హెచ్‌లు పాల్గొన్నారు.

# 39వవార్డులో భారీ అన్న సమారాధన



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సనపల సీతారామాంజనేయులు

మాధవధార : వినాయక ఉత్సవాల్లో భాగంగా కుంచుమాంబ యూత్ కమిటీ సభ్యులు మొదటి రోజు నుంచి గత తొమ్మిది రోజులుగా ప్రతి నిత్యం భక్తులకు ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న మాధవ ధార కుంచమాంబ యూత్ కమిటీ సేవలు ఎనలేనివని 39వవార్డు మాజీ కార్పొరేటర్ సనపల సీతా రామాంజనేయులు అన్నారు. వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని సనపల సీతారామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్న కుంచమాంబ యూత్ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగు యువత ఉపాధ్యక్షులు సనపల వరప్రసాద్, కమిటీ సభ్యులు పప్పల వరహనరసింహం, సనపల తాత, మెట్ట రవికుమార్, గొండు వినయ్ తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నవరాత్రుల సందర్భంగా 13వ వార్డు గణేష్‌నగర్‌లో శ్రీశ్రీ ఆనంద గణపతి యూత్ నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కెకె రాజు, 13వ వార్డు ప్రెసిడెంట్ ఎస్.గోవింద్, యూత్ ప్రెసిడెంట్ బి.శ్రీను హాజరయ్యారు.

గణేష్ నవరాత్రుల సందర్భంగా 12వ వార్డు చిన్నూరులో లిటిల్ గాయ్స్ యూత్ నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె.రాజు, 12వ వార్డు ప్రెసిడెంట్ ముత్యం సూర్యరావు హాజరయ్యారు.



గణేష్ నవరాత్రుల సందర్భంగా 41వ వార్డు ఇండస్ట్రీయల్ ఎస్టేట్ లో ఎస్టేట్ యూత్ నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కెకె.రాజు, 41వ వార్డు ప్రెసిడెంట్ సీహెచ్.ఈశ్వరరావు, కుమార్ లోక్‌నాధ్ హాజరయ్యారు.

# ఈ కలయికలో విజయం తథ్యం మిత్రమా

## డాక్టర్ అన్న రాకతో విశాఖ వైకాపాలో నూతనోత్సాహం



విశాఖ సిటీ : జన నాయకుడు, వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి అశయసాధన కోసం మనమంతా కలసికట్టుగా పనిచేసి వైకాపా ని అధికారంలోకి తీసుకురావాలని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయ కర్త ఎం వీ వీ సత్యనారాయణ తెలిపారు. అధినేత జగన్ ఆశీస్సులతో వైకాపాలో చేరి దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త గా భాద్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఎం వీ వీ ని డాక్టర్ రమణ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పార్టీ అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించుకున్నారు.

### ఎ.పి.ఆర్.జే.సి.బాలికల పాఠశాలలో విద్యార్థినికి గాయం

భీమునిపట్నం : స్థానిక ఎ.పి. ఆర్.జే.సి. బాలికల పాఠశాలలో మంగళాపురం గ్రామం కు చెందిన తొమ్మిదవ తరగతి చదువుతున్న తుంపాల. సోని స్కూల్ లో మండల స్థాయి స్కూల్ గేమ్స్ కు లాంగ్ జంపు ప్రాక్టీస్ చేస్తు న్నప్పుడు పడి కాలి గాయ మయిందని వైజాగ్ కే.జీ.హెచ్. తీసుకొని వెళ్ళ మన్నారని తీసుకొని వెళ్లి జాయిన్ చేసామని ప్రస్తుతం విద్యార్థిని కోలుకుం టోందని ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు.

# సుబాష్‌నగర్‌లో కుంకుమ పూజ

## పూజ కార్యక్రమంలో పాల్గున్న మాజీ కార్పొరేటర్ పెంటకోట వీర లక్ష్మి ...



కంచరపాలెం : జీవీఎంసీ 41 వ వార్డు పరిది సుబాష్ నగర్ వద్ద యూత్ స్టార్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వరసిద్ధి వినాయక చవితి మహోత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం ఉదయం స్వామివారికి కుంకుమ పూజ నిర్వహించారు . కార్యక్రమంలో పాల్గున్న టీడీపి వార్డు మాజీ కార్పొరెటర్ పెంటకోట వీర లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు . కార్యక్రమంలో నిర్వహకులు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు .

# లారీ ఢీకొన్న సంఘటనలో బాలిక మృతి



మధురవాడ, : లారీ ఢీకొన్న సంఘటనలో 8 ఏళ్ల బాలిక మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. టి యం పాలం పోలీస్టేషన్ పరిధిలో జీవీఎంసీ ఐదో వార్డ్ మారికవలస రాజీవ్ గృహకల్ప సముదాయంలో 30 బ్లాకు వద్ద రోడ్డు దాటుతున్న బాలికను జీవీఎంసీ పారిశుధ్య నిర్వహిస్తున్న లారీ ఢీకొన్న సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందింది దానికి లో తెలిపిన వివరాల ప్రకారం రాజీవ్ గృహకల్ప 161 నివాసముంటున్న కాస్త బాలకృష్ణ భార్య లక్ష్మి తో కలిసి కుమారుడు రాము మృతురాలు ఆశ నీతో నివాసముంటున్నారు . వృత్తిరీత్య బాలకృష్ణ టీవీ మెకానిక్ గా జీవనం సాగిస్తున్నాడు. ఎప్పట్లాగే బాలకృష్ణ మెకానిక్ పనుల కొరకు బయటికి వెళ్లే సమయంలో బయటకు వెళ్లారు. బాలకృష్ణ రెండో సంతానమైన కాక స్తుల హాసిని(8) పాన్ షాప్ కివెళ్లి తిరిగి వస్తున్న సమయంలో కాలనీలో చెత్తను సేకరించి వస్తున్న లారీ నెంబర్ ap31th7078 ఢీకొన్న సంఘటనలో ఎక్కడ మృతి చెందింది సమాచారాన్ని అందుకున్న చాలా సి ఐ కే లక్ష్మణ మూర్తి , ట్రాఫిక్ ఎస్ఐ ఆర్‌ఆర్ నర్సింగ్రావు ఆర్ ఎస్ ఐ, పి రాంబాబు సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీసి మృతదేహాన్ని సవపరీక్ష నిమిత్తం కె జి హెచ్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు లారీ నడిపిన డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నాడు

# నేడు ట్రైకార్ రుణాలకు ఇంటర్వ్యూలు

కొయ్యూరు : ట్రైకార్ రుణాల మంజూరుకు ఈ నెల 22వ తేదీన స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఎస్‌కె.రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఎంపిక కోసం 22న సెలక్షన్ కమిటీ వస్తున్నట్లు తెలిపారు.

ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు కుల, తదితర దృవపత్రాలతో 22వ తేదీ ఉదయం 11 గంటలకు ఎంపిడిఒ కార్యాలయానికి హాజరు కావాలని ఆయన కోరారు.

# వర్షాలతో పంటలకు ఊరట

రావికమతం : సరైన సమయాల్లో సరైన వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డ తరుణంలో ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అడపాదడపా కురిసిన వర్షాలకు నారుమడులు సిద్ధం చేసి రైతులు వరి విత్తనాలు చల్లారు. తదుపరి నారు ఎదగడంతో నాట్లు వేశారు. ఆ తర్వాత సరైన వర్షాలు కురవలేదు. ఎండాకాలం మాదిరిగా ఎండ తీవ్రతకు ప్రజలు, రైతులు ఇబ్బందులు పడ్డారు. నారుమడులు కూడా ఎండిపోయే దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గత కొద్ది రోజులుగా మోస్తరు వర్షాలు పడుతుండటంతో మండల ప్రజలు, రైతులు ఊరట పొందుతున్నారు.

# చమ్మచింత భారీ అన్నదానం

నాతవరం : మండలంలో చమ్మచింత గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లోని భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ పి.లక్ష్మికాంత్ ఆర్థిక సహాయంతో అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 3వేల మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మికాంత్ సేవాసంఘం సభ్యులు వై.సందీప్, రవిచంద్ర, శివాజీ, పవన్, శేఖర్ పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో మొహర్రం ప్రార్థనలు



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిది డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ మస్జిద్ - ఈ -అల్ ఖాదిర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మొహర్రం పురష్కరించుకొని శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా చిన్నారులు ఖురాన్ పఠించారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన పానియాన్ని పలువురికి అందజేశారు.

కార్యక్రమంలో మస్జిద్ కమిటీ కార్యదర్శి అన్సర్ వలి, నూరి, జిలానీ తదితరులు పాల్గున్నారు.

# 24న విశ్వబ్రాహ్మణల భారీ ర్యాలీ



నర్సీపట్నం : ఈనెల 24న నర్సీపట్నంలో విశ్వబ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పెదపాటి గోవిందరావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు ఐదు కుల వృత్తులుగా విడిపోయి ఉన్నారని, కమ్మరి, వడ్రంగి, స్వర్ణకారులు, శిల్పి, కంచరి వృత్తుల వారందరినీ ఒకే వేదికపై తీసుకువచ్చి ర్యాలీ నిర్వహిస్తామని వెల్లడించారు. విశ్వబ్రాహ్మణులను బిసిలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములలో దుకాణాల సముదాయాలు నిర్మించి విశ్వబ్రాహ్మణులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా మరికొన్ని డిమాండ్లపై ఈ ర్యాలీ నిర్వహిస్తామని ర్యాలీలో విశాఖ జిల్లా నుంచి వేలాది మంది హాజరయ్యే ఈ ర్యాలీలో 13 జిల్లాల నుంచి విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి రాష్ట్ర స్థాయి నాయకులు హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విశ్వబ్రాహ్మణ ఐక్య వేదిక ప్రతినిధులు సప్పా రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై జనసేన అలుపెరగని పోరాటం



రోలుగుంట : ప్రజాసమస్యలపై జనసేన పార్టీ అలునపెరగని పోరాటం చేస్తుందని చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పివిఎస్ఎన్.రాజు అన్నారు. శుక్రవారం రోలుగుంట మండలం గుండుబాడు పంచాయితీ బలిజపాలెం, గుర్రాలపాలెం , కశిరెడ్డిపాలెం గ్రామంలో పర్యటిచారు. అక్కడ ప్రజల ఎదుర్కొంటున్న సమన్యలైన తాగు నీరు, ఆరోగ్యము , ఉపాధి, విద్యకు సంబంధించిన ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయన్నారు. వారి సమస్యల సాధన కొరకు అవసరమగు ప్రయత్నము జనసేన పార్టీ తరపున పోరాటం చేస్తామన్నారు.

అదే విధంగా జనసేన జెండాను పలు గ్రామాల్లో ఆవిష్కరించారు. అనంతరం వైసిపి, టీడీపీల నుండి సుమారు 100 మంది జనసేనలోకి చేరారు. ఈ కార్యక్రమంలో బల్జిపాలెం గ్రామానికి చెందిన సత్తిబాబు, సత్తిబాబు, బి. మహారాజు, ఎం. ఈశ్వరరావు, ఎస్.అప్పారావు, కె.గోవిందా, ఎం. గోవింద, ఎస్. కన్నబాబు, ఎస్. శ్రీను, ఎస్.నగేష్, గుర్రాలపాలెం నుండి గడసాల అర్జున, ఎం. బుజ్జి, బి. రాజు, జి.శ్రీను, కృష్ణ, ఆనంద్, బి.అర్జున, జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మార్పుకోసం కృషి...

యుక్తవయసులోకి అడుగిడిన యువతీ యువకులు నిష్కల్మశమైన ప్రేమతో పెళ్ళాడి జీవిస్తున్నప్పుడు, తండ్రి, ఇతర కుటుంబ పెద్దలు కత్తికట్టి వారిని బలితీసుకోవడం దిగ్భ్రాంతికరం. ఇటీవల మిర్యాలగూడలో తన కుమార్తె వివాహమాడిన వ్యక్తిని తండ్రి హత్య చేయించాడు. కుమార్తె ఆ యువకుడిని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నదని, ఆమె గర్భవతి అని తెలిసిన తర్వాత కూడా ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఈ దుర్ఘటన నుంచి సమాజం తేరుకోకముందే హైదరాబాద్ నగరంలో మరో దారుణమైన దాడి జరిగింది. కన్న తండ్రి నమ్మించి దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన కుమార్తె దవాఖానలో విషమ పరిస్థితుల్లో ఉన్నది. పిల్లల ప్రేమను అంగీకరించకుండా, వారి మానాన వారిని బతుకనీయకుండా కక్షగట్టి దాడులు చేయడం ఆందోళనకర పరిణామం. కొద్దికాలం కిందట నల్లగొండ జిల్లా లింగరాజుపల్లికి చెందిన ప్రేమ జంట పాణభయం ఉండటంతో ముంబయికి వెళ్ళి బతుకుతుంటే, యువతి తండ్రి మనసు మారినట్టు నటించి వారు తిరిగి రాగానే అల్లుడిని హత్య చేయించాడు. దీంతో ఆయన కుమార్తె కూడా ఆత్మహత్య చేసుకున్నది. హైదరాబాద్ నగరంలోని అబ్దుల్లాపూర్‌మెట్‌లో యువతిని ఆమె బంధువులు హత్య చేస్తే, అంబర్‌పేట్‌లో యువతి కుటుంబీకులు ఆమె భర్తను దారికాచి హతమార్చారు. తల్లిదండ్రులు కుదిర్చిన సంబంధాన్ని చేసుకునే పాతకాలం కాదిది. పిల్లలు తమకు నచ్చిన వ్యక్తిని వివాహమాడటమే వాంఛనీయం. కానీ వాస్తవాన్ని జీర్ణించుకోలేని పెద్దలు ఇటువంటి క్రూరత్వానికి పాల్పడుతున్నారు.

తమ కుమార్తె ప్రేమించి పెండ్లి చేసుకుంటే, అందులోనూ కులాంతర వివాహం చేసుకుంటే తమ పరువు పోతుందనే అభిప్రాయంతో తం డ్రి ఇతర బంధువులు హత్యలకు పాల్పడుతున్నారు. ఇటువంటి పరువు హత్యలు ఉత్తరాది రాష్ట్రాలలో ఎక్కువ. గణాంకాలు పరిశీలిస్తే ఉత్త ర్రపదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల్లో ఇటువంటి దారుణాలు ఎక్కువ గా సాగుతున్నాయి. అక్షరాస్యత, సామాజికాభివృద్ధి ఎక్కువగా ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ఇటువంటి దాడులు జరుగుతుండటం ఆశ్చర్యకరమే. యువతీయువకులకు తమ జీవిత భాగస్వామిని నిర్ణయించుకునే హక్కు ఉంటుంది. కానీ వారి ఇష్టాయిష్టాలను గౌరవించే స్థితిలో తల్లిదండ్రులు, సమాజం లేకపోవడమే దారు ణం. యువతి తన తల్లిదండ్రులను విడిచి వెళ్ళి తనకు నచ్చిన యువకుడిని వివాహమాడితే పరిణామాలు ఎట్లా ఉంటాయో అందరికీ తెలిసిందే. తల్లిదండ్రులు తమ కుమార్తె ప్రేమికుడు లేదా భర్తపైన అపహరణ కేసు పెడుతారు. వారి కోసం వేట మొదలవుతుంది. ఇటువంటి సందర్భాల్లో పోలీసులు తల్లిదండ్రుల ప్రలోభాలకు లొంగి ప్రేమికులపై ఒత్తిడి తెచ్చిన ఉదంతాలు అనేకం ఉన్నాయి. అన్ని ఒత్తిడులకు తట్టుకొని ప్రేమజంట నిలదొక్కుకున్నా, ప్రాణభయం వెం టాడుతూనే ఉంటుంది. ఈ కాలంలో ప్రేమ జంట భయపడి పారిపోయే పరిస్థితే రాకూడదు. తల్లిదండ్రుల తరఫున వీరిని ఎవరూ బెదిరించకుండా, ఒత్తిడి తేకుండా భరోసా, భద్రత కల్పించాలె. అయితే పోలీసులు కాపలా ఉండి భద్రత కల్పించడం ఎల్లవేళలా సాధ్యం కాదు. తల్లిదండ్రులు నమ్మించి ఆదమరిచిన ఏ క్షణంలోనో దాడులు చేయించవచ్చు. అందువల్ల కులాంతర వివాహాలు తప్పేమీ కాదనీ, అది గొప్ప విషయమే తప్ప, పరువు పోయేదేమీ లేదని తల్లిదండ్రులకు బోధపరుచాలె.

పరువు హత్యలను నిరోధించడానికి ప్రత్యేక చట్టం చేయాలనే వాదన కూడా ఉన్నది. కానీ చట్టాల కన్నా సామాజిక మార్పు ప్రధానం. తెలంగాణలో కానీ ఇతర సమాజాల్లో కానీ కులాంతర వివాహాల సంఖ్య తక్కువేమీ లేదు. ఇటీవలికాలంలో ఉన్నత విద్యావంతులు, సామాన్యు లు, మధ్యతరగతి సహా అన్నివర్గాల వారు కులాంతర వివాహాలు చేసుకోవడం ఎక్కువైంది. కానీ పత్రికలు, టీవీ చానెల్స్ ఈ అభ్యుదయకర వార్తలకు తగినంత ప్రచారం ఇవ్వడం లేదు. దీనినొక ఆదర్శంగా ప్రసారం చేయడం లేదు. పరువు పేర సాగే హత్యలనే సంచలనాత్మకంగా ప్రసారం చేస్తున్నాయి. దీంతో ఒక హత్య ప్రభావం ఇతర తల్లిదండ్రులపై పడే ప్రమాదం ఉన్నది. ప్రేమ వివాహాలను నిరోధించడం ఇరువురికి సంబంధించిన లేదా కుటుంబానికి చెందిన వ్యవహారం కాదు. సామాజిక పరివర్తనను అడ్డుకోవడంగా గుర్తించాలె. పరువు పేరుతో ఒక హత్య జరిగినప్పుడు దానిని రాజకీయంగా లేదా ప్రత్యర్థులపై కక్ష తీర్చుకోవడానికి ఉపయోగించుకుందామనే ధోరణి కనిపిస్తున్నది. ఇది అత్యంత హీనమైన ఆలోచనాధోరణి. పరువు హత్య జరిగినప్పుడు సమాజం తీవ్రంగా ఖండించాల్సిందే. కానీ అంతటితో ఆగకుండా సమాజంలో పేరుకు పోయిన పాతకాలపు ఆలోచనా ధోరణిని మార్చడానికి కృషి చేయాలె.

# తెన్నేటి సేవలు మరువలేనివి



గాజువాక: "విశాఖ ఉక్కు-ఆంధ్రులహక్కు అనే నినాదంతో విశాఖపట్నంలో ఉక్కు కర్మాగార ఏర్పాటుకు డా.తెన్నేటి విశ్వనాధం చేసిన సేవలు మరువలేనివని విశాఖ ఉక్కు డైరెక్టర్ (ప్రాజెక్ట్) పి.సి.మహపాత్రో అన్నారు. ఉక్కు నగరంలో తెన్నేటి విశ్వనాధం 123జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉక్కు డైరెక్టర్ పి.సి.మహాపాత్రో తెన్నేటివిశ్వనాధ విగ్రాహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖలో ఉక్కు కర్మాగారాం ఏర్పాటుకోసం ఆయన చేసిన త్యాగం స్ఫూర్తిదాయ కమన్నారు. ఈ సంధర్భంగా ఆయనని స్మరించుకోవడం మనఅందరి భాద్యతన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పి.కె.మహాపాత్రో, కార్మిక సంఘం నాయకులు వైటిదాస్, జి.బోసుబాబు, బలిరెడ్డిసత్యన్నారాయణ, జె.రామకృష్ణ, ఉక్కు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం



భీమునిపట్నం : స్థానిక గంటా క్యాంపు కార్యాలయంలో భీమిలి నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో భీమునిపట్నం జోన్ లో మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉన్నాదని,దానిని పరిష్కరించాలని, భీమిలి మండలం లో రేవల్ల గట్టు ఏర్పాటు చెయాలని...

పద్మనాభం మండలం పాండవులు తట్టు కొవ్వాడ పెంట మీదుగా అనంతవరం కలుపుతూ రోడ్ వేయాలని , పాంద్రంగి కాజ్ వె పూర్తిగా పోయిందని దాన్ని మారామత్తులు చేయాలని,ఆనందపురం లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు, రిజర్వాయర్ ను అభివృద్ధి, మధురువాడ లో డిమార్ట్ దగ్గర ట్రాఫిక్ నియంత్రణ చెయాలని రేవ్వళ్ళ పాలెం మాస్టర్ ప్లాన్ రోడ్ అభివృద్ధి, అలాగే ఓటర్ల నమోదు కార్యక్రమం పార్టీ పరంగానియోజకవర్గం లో చేర్పులు సరిగా జరిగేలా పర్యవేక్షించాలని ,తీర్మానం చేశారు.ఇందులో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్‌బాబు, మాజీ మంత్రివర్యుల అప్పలనరసింహరాజు, ఏఎంసీ ఛైర్మన్ కోరాడ నాగభూషణరావు, గిడ్డంగుల డైరెక్టర్ మణి శంకర నాయుడు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి,భీమిలి తగరపువలస డివిజన్ అద్యక్షులు గంటా.నూకరాజు, కొప్పల.రమేష్ ,మాజీ చైర్ పర్సన్ కొప్పల.ప్రబావతి, బమ్మిడి.ఉమా, ఎంపీపీ వరలక్ష్మి , జెడ్పీటీసీ దామోదరరావు సమన్వయ కమిటీ సభ్యులు స్థానిక టిడిపి నాయకులు పి.యోగి, కాసరపు.నాగరాజు, గిడుతూరి శ్రీనివాసరావు, చురకల. రమణ, పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు, కీటకాలు మాయం

### - ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు వైదేహి




సి.హెచ్.సి.లో రోగులకు, వారి బంధువులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

చోడవరం : పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు, కీటకాలు మాయ మవుతాయని సి.హెచ్.సి. వైద్యాధికారిణి వైదేహి అన్నారు. స్థానిక సి.హెచ్.సి.లో (వెక్టార్ బార్న్ డిసీజెస్) క్రిమి, కీటకాదుల వలన వచ్చెడి రోగాలు, వాటి నుండి తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై శుక్రవారం ప్రజలకు, రోగు లకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా సి.హెచ్.సి. వైద్యాధికారిణి వైదెహి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో బాటు పరిసరాలు అంతే పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రస్తుతం వానలు కురుస్తుండటంతో దోమలు, ఈగలు ఎక్కడ పడితే అక్కడ వాలి గుడ్లు పెడతాయని, తద్వారా మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయని తెలియజేసారు.

ఈగలు, దోమల నుండి ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత, స్వీయ రక్షణ పొందాలని తెలిపారు.

కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్ధాలు తీసుకోరాదని తెలియజేసారు. వీటి కారణంగా డయేరియా కూడా రావచ్చునని తెలియజేశారు. జ్వర తీవ్రతను బట్టి ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. జ్వరాలు, డయేరియా వంటి వ్యాధుల నివారణలో వైద్యుల సలహాలు, సంప్రదింపులతో ప్రజలందరు సహకరించాలన్నారు.

వైద్యుల సూచనలను తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మహేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## జీవితం – ఒక గమ్యం

జీవితం ఒక గమ్యం రా...
నడచిన కొలచి యెక్కువరా...
పరుగులు దీసే పయనంరా...
వెళ్ళిన కొలది యెంతోరా...
అడవులలో మానవులున్నా...
కొండల్లో నివసిస్తున్నా...
కాలం మానవ జీవనరా...
నడవడి మానవధర్మమురా...
బతికుంటే బలుసాకన్నారు పెద్దలు
అలగనీ...
లక్ష్య సాధన కాదంటామా?
కడలి ప్రయాణం మానేస్తామా?
గాలివోడలు వద్దంటామా?
శత్రువు నెదిరిస్తాము సరిహద్దుల్లో...
మనిషికి నడుపును జ్ఞానం రా...
మానవా.... నీ... మహనియ్యతినీ...
ఆరోగ్యం మనిషికిరా...
ముసలితనం కాదురా...
మహాభాగ్యంగా...
మోయుమురా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

# పంచాంగం

మాసం : భాద్రపద; తిథి: త్రయోదశిరా.తె.4.37; ధనిష్ఠ రా.7.43; రా.తె.వ.3.35ల 5.20 | శనివారం 22-09-2018

**మేషం** : సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు. **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివా హితులకు అనుకూలం. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి. **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసు కుంటుంది. వాహన యోగం పొందుతారు. **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. **కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెల కువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కల యిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారు లకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగ స్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చు కుంటారు. **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగా లలో బాగా అభివృద్ధి చెందు తారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తు వులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి. **మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్మలను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవ తారు. **కుంభం** : నిరు ద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందుతారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు విలువైన వస్త్రాలు, ఆభరణాలు అమర్చుకుంటారు. బంధు మిత్రుల కల యికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. గృహంలో మార్పులు, మరమ్మత్తులు చేపడతారు.

# దక్షిణ నియోజకవర్గ వార్డు స్థాయి ఆత్మీయ సమావేశం





పూర్ణమార్కెట్ : ఇటీవల కాలంలో విశాఖ దక్షిణ నియోజకవర్గంలో చోటుచేసుకున్న పరిణామాల్లో భాగంగా దక్షిణ నియోజకవర్గానికి సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న కోలా గురువులుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆయన స్థానంలో నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు పైడి వెంకటరమణమూర్తిని సమన్వయకర్తగా అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో నియమించారు. ఇందులో భాగంగా శుక్రవారం నియోజకవర్గ వార్డుస్థాయి ఆత్మీయ సమావేశాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో వున్న అన్ని వార్డుల అధ్యక్షులను కోలాగురువులు పరిచయం చేశారు.ఈ క్రార్యక్రములో దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు పార్టీ కి కట్టుపడి పనిచేస్తానాని హామీ ఇచ్చారు. పార్టీ లో ఉన్న ప్రతీ ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో సమానమని అన్నారు. నియోజకవర్గ స్థాయిలోను ఉన్న వైకాపా సభ్యులు అందరూ సమానమేనని అన్నారు. ఏది ఎమైనా పార్టీ ని అభివృద్ధి పధంలో నడిపించి అధినేత జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. అధినేత ఈ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం పడుతున్న కష్టాలు చూస్తుంటే భాద కలుగుతోంది అన్నారు.అగర్భ శ్రీ మంతుడైన జగన్ తన సుఖాలను వదలి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొనే0దుకు ప్రజాసంకల్ప యాత్ర నిరవధికంగా కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్‌వెస్లీ, రామ జోగి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 24వ తేదీకి సంకల్ప యాత్ర 3000 కిలోమీటర్లు పూర్తి చేసుకుంటుంది. అటువంటి జననాయకునికి మనమంత సంఘీ భావంగా ఈ నెల 25,26,27 తేదీలలో నియోజకవర్గంలో పాద యాత్ర చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.ఈ నియో జకవర్గ పరిధిలోని పాదయాత్రకు ప్రతివక్కారు సహకరించాలని కోరారు. రూట్ మ్యాప్ ను వార్డ్ ప్రెసిడెంట్లు డిజైన్ చేయాలని సూచించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# మాతృమూర్తి సేవా పురస్కారం - సెప్టెంబర్ 2018

విశాఖపట్నం: 'అమ్మ అన్నది ఒక కమ్మని మాట... అది ఎన్నెన్నో తెలియని మమతల మూట'... అన్నారు. దాశరథి అమ్మంటే అనురాగం, ఆప్యాయత, అమ్మంటే అనిర్వచనీయమైన ఆనందానుభూతి, ప్రేమకు నిలువెత్తు రూపం. జీవితంలో ప్రాపంచిక విషయాలు తెలియచేసే విద్యాలయం అమ్మ. తనకు వృద్ధాప్యం వచ్చినా సంతానానికి అరవై ఏళ్లు దాటినా వాళ్లను పసిపాపలుగానే ఊహించుకొని ఓపిక వున్నంత వరకూ సేవను, ప్రేమను పంచే మహాప్రేమాన్విత అమ్మ. అలాంటి అమ్మను సేవించుకోవడం ఈ రోజుల్లో చాలామందికి సాధ్యం కావడంలేదు. వృద్ధాశ్రమంలో జీవితపు చరమాంకంలో సంతానానికి దూరంగా ఎందరో తల్లిదండ్రులు నివసిస్తున్నారు. మరికొందరు పిల్లల నిరాదరణకు లోనై నిరాధారులుగా వీధుల పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో 'అమ్మ'ను ప్రేమగా చూసుకునేవారికి 'మాతృమూర్తి సేవా పురస్కారం'తో సత్కరించాలని మేడా బుజ్జమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు విశాఖపట్నం వారు నిర్ణయించారు. ఈనెల 24వతేదీన ఈ పురస్కారాలను వీరికి డాక్టర్ జాలాది విజయ, రాంభట్ల నృసింహశర్మ, పెబ్బిలి వెంకట సుబ్బారావు, పెరుంబుధూరి శ్రీనివాస రామానుజం, దువ్వూరు భాస్కరరెడ్డిలకు

విశాఖపట్నం పౌర గ్రంథాయలంలో సాయంత్రం 6గంటలకు ప్రదానం చేస్తున్నామని మేనేజింగ్ ట్రస్టీ మేడా మస్తాన్‌రెడ్డి తెలియజేశారు.



**మండల కేంద్రమైన పరవాడలోగలచెత్త కుప్పలునుశుక్రవారము తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలోతోలిగించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టిమండల ప్రదాన కార్యదర్శి పైల రామచంద్రరావు, జన్మభూమి కమిటి మెంబర్ రెడ్డిశ్రీనువాసురావు, పిల్లాజగదీష్, వర్రి హరి తదితరులు పాల్గొన్నారు.**

# అన్నధానం ప్రారంభించిన జాని



అనకాపల్లి : పట్టణంలో గాంధి నగర్ సమీపంలో ఉన్న అంజియ్యకోలనీలో వరసిద్ది వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, శుక్రవారం ఏర్పాటు చేసిన, అన్నధాన కార్యక్రమాన్ని అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు ప్రారంభించారు. ముందుగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొణతాల మురళీ కృష్ణ తదితరులతో కలిసి గణపతిని దర్శించుకున్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేసారు. ఉత్సవ కమిటీ పెద్దలు వారని సాదారంగా ఆహ్వానించి సత్కరించారు. ఈకార్యక్రమంలో యువజన విభాగం నాయకులు జాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.300 కోట్ల రుణ సౌకర్యం : పీడీ

రాపూరు : జిల్లాలోని 40 వేల పొదుపు సంఘాలకు కలిపి బ్యాంక్ లింకేజీ కింద పలు విడతల్లో రూ.300 కోట్ల రుణ సౌకర్యం కల్పించామని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కేఎం రోజ్‌మాండ్ తెలిపారు. రాపూరు వెలుగు కార్యా లయంలో నిర్వహించిన పొదుపు సంఘాల 13వ వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.8 కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద మరో రూ.4 కోట్ల మేర రుణసౌకర్యం కల్పించామన్నారు. తీసుకున్న అవసరానికి రుణం సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని పేర్కొ న్నారు. ఇప్పటికే రుణం తీసుకున్నవారు 98 శాతం మంది తిరిగి చెల్లించా రన్నారు. పసుపు, కుంకుమ పథకంలో మూడు విడతలుగా ఒక్కో పొదుపు మహిళకు రూ.8 వేల చొప్పున చెల్లించామన్నారు. ఇక రూ.రెండు వేలు చెల్లించాల్సి ఉందన్నారు. ఇవి త్వరలోనే చెల్లిస్తామన్నారు. ఇంకా ఈ నిధులు అందని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాంటి వారిని గుర్తించేందుకు వెలుగు ఆధ్వర్యంలో 10 రోజులుగా సర్వే నిర్వహిస్తున్నామన్నారు.

అనంతరం వెలుగు కార్యాలయ ఆవరణలో పీడీ చేతులమీదుగా మొక్కలు నాటారు. పచ్చదనం ఆవశ్యకతను ఆమె పొదుపు మహిళలకు వివరించారు. ప్రతి సభ్యురాలు వారివారి ఇళ్లలో రెండేసి మొక్కలు నాటి పచ్చదనాన్ని ఇనుమడింప చేయాలన్నారు. అన్ని గ్రామాల్లోని పొదుపు సంఘాలకు మొక్కలు పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం పలువురు అధికారులకు పొదుపు మహిళలు సన్మానం చేశారు. రాపూరు వెలుగు ఏపీఎం క్శిణ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వెలుగు ఏసీ మురళి, డీపీఎం ఉన్నతి రజనీకాంత్, ఏపీఎం వైడీపీ చంద్రశేఖర్, ఏరియా కోఆర్డినేటర్ వసుంధర, ఏపీఎం కృష్ణయ్య పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కర్రిసీతారాం మరియు శ్రీ సంతోషిమాత యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో

# అన్నసమారాధన



సింహాచలం: 72 వార్డు సింహాచలం పరిసర ప్రాంతాల లో శ్రీ శ్రీ శ్రీ సిద్ధివినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భారీగా అన్నసమారాధన కార్యక్రమాలు జరిగాయి ముఖ్యం గా మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం ఆధ్వర్యంలో స్వామి కల్యాణమండపం వద్ద అన్నసమారాధన మరియు రాజవీధిలోని శ్రీ సంతోషిమాత యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అన్నసమారాధనను టీడీపీ నాయకుడు కో ఆపరేటివ్ బ్యాంకు ప్రెసిడెంట్ కర్రి స్వామి ముఖ్య అతిధి గా హాజరై అన్నసమారాధన భక్తులకు వడ్డించి ప్రారంభించారు.

సింహాచలం విజినిగిరిపాలెం అడివివరం లందగరువు ప్రాంతాలనుంచి భారీగా భక్తులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం, కర్రి స్వామి, గుసిడి శంకర్రావు, నరవాలా అప్పారావు, మేకా కాసుగోపాల్, కోలుసుఅప్పారావు ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయంగా దూసుపోతున్న బుల్లిబాబు

## వైసిపిలో కీలక వ్యక్తిగా ఎదిగిన వైనం



అనకాపల్లి : వైఎస్సార్‌సిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు రాజకీయంగా దూసుకు పోతున్నారు. అనకాపల్లి వైసిపిలో ఇప్పటికే ఒక కీలకమైన వ్యక్తిగా ఎదిగారు . ప్రతి పక్ష నాయకునిగా తెలుగుదేశం పార్టీపై నిరంతరం పోరాడుతూ అధికార పార్టీని దడపుట్టిస్తున్నారు. కశింకోట మండల వ్యాప్తంగా వైసిపిని ఎంతో బలపర్చి అనకాపల్లిలో కూడా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారు. ఆర్‌ఈసిఎస్‌లో జరిగే అవినీతి విషయంలో గాని దేవాలయ భూముల పరిరక్షణ విషయంలో గాని ఆయన చేసిన పోరాటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించైనా సరే అధికార పార్టీ దుర్మార్గాలపై పోరాడుతూ అదే క్రమంలో వైసిపి ఎప్పటికప్పుడు మరింత బలోపేతం చేస్తూ వస్తున్నారు. 29వ తేదీన బుధవారం జగన్ పాదయాత్ర అనకాపల్లి చేరుకోనున్న తరుణంలో కార్యక్రమం విజయవంతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. కేవలం కశింకోట గ్రామం నుండే 4000 మందిని జగన్ పాదయాత్రకు తీసుకు వచ్చేలాగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆశయ సాధనలో గాని వైసిపికి జవసత్వాలు నింపే విషయంలో ఎంతో కృషి చేస్తున్న బుల్లిబాబుకి తప్పక పార్టీలో సముచిత స్థానం లభిస్తుంది అని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# 29న పురాతన కళలపై వర్క్‌షాప్



విశాఖపట్నం: పర్యావరణానికి ప్రాధాన్యతనిస్తూ పురాతన పద్ధతులతో వస్తువులను తయారు చేయడం, వినియోగించడంపై ఈనెల 29,30న బీచ్‌రోడ్డులో గల హవామహల్‌లో వర్క్‌షాపును నిర్వహించనున్నట్టు 'దక్రాఫ్ట్ ట్రీ' సంస్థ నిర్వాహకురాలు ప్రగతి భట్టచార్య తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ విశాఖకు చెందిన వే ఫౌండేషన్, రాజస్థాన్‌కు చెందిన ద క్రాఫ్ట్ ట్రీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వే ఫౌండేషన్ నిర్వాహకులు గంటా స్వామి మాట్లాడుతూ పర్యావరణానికి ప్రాధాన్యత ఇవ్వాలనే ముఖ్య ఉద్దేశ్యంతో రాజస్థాన్ నుంచి మాస్టర్లను ఆహ్వానించి, వారు తీసుకొచ్చిన పర్యావరణ హిత వస్తువులతో వివిధ రకాల వస్తువులను తయారు చేసే విధానాన్ని ఇక్కడ మహిళలకు నేర్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ నెల 29, 30 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించే వర్క్‌షాపు శిక్షణ కోసం ఆసక్తి గల మహిళలు 80082 22151 అనే ఫోన్‌నెంబర్‌ను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ వినియోగించుకోవాలని హవామహల్ మేనేజింగ్ డైరక్టర్ మయాంక్ కుమారిదేవ్ కోరారు.

# దామోదర సంజీవయ్య జాతీయ లా యూనివర్శిటీ 11వ వార్షికోత్సవ వేడుకలు

## ఈనెల 22 నుంచి 30 వరకు వార్షికోత్సవ వేడుకలు నిర్వహణ



సబ్బవరం: సబ్బవరం మండలంలోని అసకపల్లి పరిధిలో గల దామోదర సంజీవయ్య జాతీయ లా యూనివర్శిటీ విశ్వవిద్యాలయంలో ఈనెల 22 నుంచి 30 వరకు 11వ వార్షికోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నట్లు లా యూనివర్శిటీ వీసీ వి.కేశవరావు విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామోదర సంజీవయ్య జాతీయ లా యూనివర్శిటీ స్థాపన సెప్టెంబర్ 23 2008న స్థాపించడం జరిగిందన్నారు. ఇప్పటికి 10 వసంతాలు పూర్తి చేసుకుని 11వ వసంతంలో అడుగు పెడుతుందని, ఈ వార్షికోత్సవానికి 'లెవెంత్ లీప్' పేరుతో ఈ వేడుకలు ఈనెల 22వ తేదీ నుంచి 30వతేదీ వరకు ఈ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించబడును. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ దయానంద్‌మూర్తి, పీఆర్వో విశ్వచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్ రైల్వేట్రాక్‌పై వ్యక్తి ఆత్మహత్య



గాజువాక: స్టీల్‌ప్లాంట్ రైల్వేట్రాక్‌పై తలపెట్టి ఒక వక్తి శుక్రవారం ఆత్మహత్య చేసకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....... సుందర్యకాలనీ ప్రాంతానికి చెందిన శివకోటి సత్యన్నారాయణ(60) అనే వ్యక్తి రైల్వేట్రాక్‌పై తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న స్టీల్‌ప్లాంట్ పోలీసులు సంఘటనస్థాలానికి వెళ్ళి మృతదేహాన్ని పోస్టుమార్టనిమిత్తం తరలించారు. మృతునికి భార్య, పిల్లలు వున్నారు. విజయనగరం జిల్లాలోని గోపాడ ప్రాంతం నుంచి వచ్చి గాజువాక సుందరయ్యకాలనీలో గత 20సం. నుంచి నివసిస్తున్నట్లు తెలిపారు. మృతుడు కార్పెంటర్ వృత్తిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ.లక్ష్మీ తెలిపారు.

# వికలాంగులందరకి సమన్యాయం చేస్తాం

## చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

చోడవరం : మండలంలోని వికలాంగులందరకు సమన్యాయం చేస్తామని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు హామీ ఇచ్చారు. స్దానిక ఎం.పి.డి.ఒ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో సదరం ధృవీకరణ పత్రాలను 66 మందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారందరు సమావేశమవ్వడానికి వీలుగా కమ్యూనిటీ భవనాన్ని నిర్మిస్తామన్నారు. మండలంలో సుమారు 675 మంది సదరం ధృవీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకోగా వారిలో 120 మందికి మంజూరు కాగా వారిలో 60 శాతం పైబడిన 66 మందికి ఎమ్మెల్యే పత్రాలను అందజేసారు. మిగిలిన వారికి ధృవీకరణ పత్రాలు అందజేసేందుకు వైద్యులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఒ. జి.వి.చిట్టిరాజు, ఎం.పి.పి. గూనూరు కొండతల్లి సత్యనారాయణ, ఉప ఎం.పి.పి. భూతనాధు నానీకుమారు, డివిజను వికలాంగ సంక్షేమ సంఘ అధ్యక్షుడు దుగ్గిరాల రవికుమారు తదితరులు పాల్గొన్నారు.



**పట్టణంలో వివేకానంద నగర్‌లో డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి, డాక్టర్ కాండ్రేగుల సత్యవతి ఆద్వర్యంలో జరుగుతున్న వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి జరిగిన నృత్య పోటీలలో పాల్గొన్న విద్యార్థినీలను అభినందించి, సత్కరిస్తున్న దృశ్యం**

# సైన్సు మ్యూజియం అభివృద్ధికి పూర్తి సహకారం

## - రూ.60లక్షలతో పార్క్, గ్రీనరీ ఏర్పాటు
## - నుడా ఛైర్మెన్ శ్రీనివాసులురెడ్డి

చెముడుగుంట : వెంకటాచలం మండలం చెముడుగుంట వద్ద ఏర్పాటు చేసిన సైన్సు మ్యూజియం(వస్తు ప్రదర్శన శాల) జిల్లాకే తల మానికమని, దీని అభివ ృద్ధికి తాను పూర్తిస్థాయిలో క ృషి చేస్తానని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హామి ఇచ్చారు. జిల్లా సైన్సు అధికారిణి రాధారాణి ఆహ్వానం మేరకు ఆయన అధికారులతో కలిసి మ్యూజియంను సందర్శించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ తాను విద్యార్థి నాయకుడిగా పనిచేస్తూ రాజకీయాల్లోకి వచ్చానన్నారు. విద్యార్థులకు సబంధించిన ప్రతి సమస్యను పరిష్కరించేందకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఈ మ్యూజియంలో అన్ని నమూనాలు ఉంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ప్రదర్శనలు తిలకించటంతోపాటు ప్రాంగణంలో ఆహ్లాదంగా గడిపేందుకు రూ.60లక్షలతో ప్రత్యేక పార్కు, బయట గ్రీనరీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో ప్రతిపాదనలు పంపి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మ్యూజియం ముందు రహదారి పక్కనే ఉన్న చెముడుగుంట చెరువులో బోటు షికార్ ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు కోరారని అయితే ఈవిషయం నుడా పరిధిలో లేనందున మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో కలిసి పర్యాటకశాఖ అధికారులతో మాట్లాడి ఏర్పాటయ్యేటా చూస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్వశిక్ష అభియాన్ పీవో విశ్వనాథ్, మండల తెదేపా అధ్యక్షులు కుంకాల నాగేంద్ర, మాజీ జడ్పీటీసీ రాచాల రవికుమార్, డిప్యూటి డీఈవో షాఅహ్మద్, పలువురు అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 100 పడకల ఆసుపత్రి సాధనకు మహా ర్యాలీ

రాయచోటి : రాయచోటికి వంద పడకల ఆసుపత్రి సాధించే వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

### 85 పశువులకు వైద్యపరీక్షలు

గొలుగొండ : పుత్తడిగైరంపేట గ్రామంలో పశు వైద్య శిబిరంలో 80 పశువులకు వైద్యాధికారిణి బోళెం అశ్వని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారిణి మాట్లాడుతూ గేదెలు, ఆవులు, మేకలకు వచ్చే వ్యాధులకు సంబందించి గాలికుంట వ్యాది టీకాలు, నట్టల నివారణ మందులు అందుబాటులో ఉన్నాయని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అంతేకాకుండా గ్రామాల్లో పశువ్యాధులు ఎక్కువగా ఉన్నట్లు రైతులు తమ దృష్టికి తీసుకు వస్తే వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**
**Sabbavaram, Visakhapatnam (Dt.) 531035**
**Contract: 83090 08289**

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**
**2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )**
**2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.**
**Sabbavaram, Visakhapatnam (Dt). 531035**
**Contact: 9441426955, 7396221464**



23వ వార్డ్ రంగిరాజు వీధి లో వినాయక చవితి అన్నదానం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి, నగర వైకాపా మహిళ అధ్యక్షురాలు గరికిన గౌరి, వార్డ్ అధ్యక్షుడు విజయకుమార్, భారీ సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



*గ్రేటర్ విశాఖ 15వ వార్డ్ నెహ్రూ బజార్ వద్ద వినాయక చవితి సంధర్భంగా వైకాపా దక్షిణ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ అధ్యక్షుడు సర్వేస్వరరెడ్డి వైకాపా నాయకులు పాల్గొన్నారు.*

# పౌష్టికాహారంపై అవగాహన

యానాం: వైద్యుల ఇచ్చిన సూచనలు పాటిస్తూ పిల్లలకు పౌష్టికాహారం అందింస్తే పిల్లలు ఆరోగ్యంగా చక్కగా ఎదుగుతారని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ డి శివగాయత్రి అన్నారు. పౌష్టికాహార మసత్సోవాలు పురస్కరించుకొని స్థానిక రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో, మెట్టకూరు హైస్కూల్‌లో విద్యార్థులకు ఆమె పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. వ్యక్తిగత శుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జిల్లిల మీనాకుమారి , ప్రధానోపాధ్యాయుడు గుత్తుల వెంకట సూర్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖ అధికారి చింతారామజోగి కె. గంగరాజు, ఎ. శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నాయకులు ప్రచారం

తాళ్లరేవు: ఇ. మల్లవరం గ్రామంలో వైకాపా నాయకులు ప్రచారం నిర్వహించారు. ముమ్మడివరం నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు, ఇంటింటా తిరుగుతూ రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమాన్ని వైకాపా ఎన్నికల ప్రణాళికను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వైకాపా ప్రవేశపెట్టిన నవరత్న పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్ళడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉడుపూడి శివన్‌నారాయణ, గుండు శ్రీనివాస్‌రావు, కె. నాగేశ్వరరావు, మట్ట లింగమూర్తి, వైదాడి ధర్మారావు, భూపతిరాజు బుచ్చిరాజు, వైదాడి శ్రీనివాసురావు, పి. తరత్నకుమారి, మాజీ సర్పంచ్ రేవు మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నిరుద్యోగుల నిరాహారదీక్ష

యానాం: పోలీసు నియమకాలలో జనరల్ అభ్యర్థులకు వయోపరిమితి పెంచాలంటూ నిరుద్యోగులు చేపట్టిన రిలేనిరాహారదీక్ష నాల్గవరోజుకు చేరుకుంది. దీక్షలో అడపా సంపత్‌కుమార్, చెల్లూరి కరీంబాబు, వెలుదుర్తి దుర్గాప్రసాద్. సంగాడి శివ, కె. సాయిసంతోష్ మరియు నిరుద్యోగులు పాల్గొన్నారు.

లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆందోళన కారులు కొద్ది గంటలపాటు మోకాలపై నిల్చుని నిరసన తెలిపారు. గవర్నర్ ఏకపక్ష నిర్ణయాలవలన నిరుద్యోగులకు వయోపరిమితి శాపంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు.

ఏ రాష్ట్రంలోని లేనివిధంగా వయోపరిమితిని కుదించడం నిరుద్యోగ జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా స్పందించి వయోపరిమితిని 22 నుండి 24 కు పెంచాలని వారు డిమాండ్ చేశారు. చేస్తున్న దీక్షకు పలుపార్టీల నాయకులు, స్వచ్ఛంద సంఘాల సభ్యులు మద్దతుతెల్పి దీక్షలో పాల్గొన్నారు.

# ప్రచారానికి పరిమితమైన స్వచ్ఛాంధ్ర

పెద్దాపురం: స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్, అవగాహన ర్యాలీలు, సదస్సులు, సమావేశాలు, ప్రకటనలు, అంతవరకే స్వచ్ఛంద్రా, స్వచ్ఛ భారత్ సరిపెట్టడం జరుగుచున్నదని ప్రజలు వాపోతున్నారు. సిబ్బంది, వనరులు, పరికరాలు లేకుండా పనిచేయమనడంతో పట్టణ గ్రామాలలో అధికారులు ప్రేక్షక పాత్రలో ఉంటున్నారు. ప్రభుత్వ పాలనలోను, ప్రత్యేక అధికారుల పాలనలోను స్వచ్ఛంధ్ర ప్రచారానికే పరిమితమైందని అంటున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది, మురికితో కాలువలు నుండి దుర్వాసనకు నిలయ మైనాయి. ఈ పరిస్థితులవలన ప్రజలు జ్వరాలు, డెంగీ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. పెద్దాపురం మండలంలో 23 పంచాయతీలలో సుమారు 80 వేల మంది నివసిస్తున్నారు. ఈ 23 పంచాయతీలకు 9 మంది కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. పూర్తిస్థాయిలో 23 మంది సెక్రటరీలను నియమించాలి అప్పుడే గ్రామాలలో స్వచ్ఛంధ్ర, స్వచ్ఛ భారతపై దృష్టి పెట్టడానికి వీలుకలుగుతుందని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి.

# రత్నగిరిపై యాగశాల శిఖర ప్రతిష్ఠ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఇటీవల ప్రారంభించిన యాగశాల శిఖరంపై కలశ ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది.

హైదరాబాద్ కు చెందిన దాత బొట్ట.పర్వతయ్య శ్రీమతి శారదాదేవి దంపతుల విరాళంతో నిర్మించిన యాగశాలను ఆగస్టు 12వ తేదీన ప్రారంభించడం జరిగింది. ఉదయం 8 గంటలకు దాత దంపతులతో ముందుగా శిఖరములకు వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ వేదపండితులు కపిలవాయి. రామశాస్త్రి,పురోహితులు చామర్తి. కన్నబాబు వైదిక బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం 9.28 ని.లకు శిఖరంపై కలశ ప్రతిష్ఠ చేశారు.అనంతరం యాగశాల లో లక్ష్మీ గణపతి,ఆయుష్య హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మారిశెట్టి.జితేంద్ర, ఏసి.ఈరంకి జగన్నాధరావు మరియు పాలక మండలి సభ్యులు,ఆలయ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేచే దేవి నవరాత్ర పందిరి రాట



రావులపాలెం: మండల పరిధి గోపాలపురంలో కొలువైన మాతా అన్నపూర్ణాదేవి నవరాత్రి ఉత్సవాలకు సన్నాహాలను ప్రారంభించారు. బుధవారం గ్రామంలో గల పట్టాభిరామాలయం వద్ద మాతా అన్నపూర్ణాదేవి 40వ దేవి నవరాత్ర మహోత్సవాలకు శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి హాజరై పందిరి రాట పాతి ఉత్సవాలకు అంకురార్పణ చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించి దేవి సేవలో పునీతులు కావాలని కోరారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలనే ఆలోచన అభినందనీయమని భక్తులు సౌకర్యార్ధం ఆలయ పాలక మండలి గ్రామస్తులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి , గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వన దేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మ వారి గుడిలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా, పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి శాస్త్రోక్తంగా గావించారు. పూజా కార్యక్రమాలను అర్చక స్వాములు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర, ఏసి ఈరంకి.జగన్నాధరావు, ఏఈవో ఎమ్.కెటివికె. ప్రసాద్,పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు, సింగిలిదేవి. సత్తిరాజు, టెంపుల్



ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ మరియ ఆలయ అధికారులు,ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.వేదపండితుల వేదా శీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేసారు.

## ఈతకోటలో ఉచిత కంటి వైద్య శిబిరం

రావులపాలెం: ఈతకోట సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో వేమగిరి పరమహంస యోగానంద నేత్రాలయ వైద్య బృందంచే స్థానిక శివ కేశవ సత్యసాయి ఆలయ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. ఈ సేవా శిబిరంలో హరిప్రియ, ఆప్టోమేట్రిష్ట్ వి.ఎస్. గౌతమ్ లు వైద్య సేవలు అందించగా 204 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 11 మందికి కంటిలో శుక్లముల ఆపరేషన్‌కు వేమగిరి తీసుకెళ్ళగా 22 మందికి కళ్ళజోళ్ళు వేసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ విజయ్, ఆప్టీషియన్ రోజా, ఎ.ఆర్. టెక్నీషియన్ ప్రవీణ్,



సుబ్బారావు, స్థానికులు టేకి రామకృష్ణ, దంతు లూరి విజయ గోపాలరాజు, వత్సవాయి కృష్ణం రాజు, పులవర్తి వెంకట సత్యనారాయణ (జై వాసవి), మోటూరి నాగమణి, కన్వీనర్ తణుకు సూర్య నారాయణ, రంకిరెడ్డి సత్యనారాయణ, ముత్యాల సునంద్, ఎస్‌విఎస్ రెడ్డి, కె. వివేకానందరెడ్డి, మన్యం పర్వత వర్ధనరావు తదితరులు సేవలు అందించారు.

# భక్తిశ్రద్ధలతో లక్ష్మీగణపతి యాగం

రావులపాలెం: కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో వేంచేసియున్న సీతారామచంద్రస్వామి, షిర్డిసాయిబాబా ఆలయంలో కొలువైన వర సిద్ది వినాయకునికి ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఇరగవరం వాస్తవ్యులు వేదస్మార్త ఆగమ పండితులు పీసపాటి లక్ష్మీగణపతి శాస్త్రి బ్రహ్మత్వంలో లోక కళ్యాణార్ధం సకల జనావళి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కార్యసిద్దికి, వ్యాపారాభివృద్ధికి లక్ష్మీగణపతి యాగం ఘనంగా నిర్వహించారు. అనంతరం తులాభారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిన్న కెవి, మల్లిడి కోటేశ్వరరెడ్డి, పడాల దామోదర రెడ్డి, పెన్మెత్స అబ్బాయిరాజు, వెలగల గోపి, జయలక్ష్మి దంపతులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కులంపేరుతో దూషించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి

## దళిత సంఘాతలు డిమాండ్

అమలాపురం: ఉప్పలగుప్తాం మండలం కిత్తలచుఋవు, పాతాళదిబ్బకు చెందిన గెడ్డం బుల్లయ్యను ఉప్పలగుప్తాం పోలీసులు స్టేషన్‌లో ఎస్.సి కులం పేరుతో తిట్టి,కొట్టి అవమానపరిచిన సంఘటనపై భారతీయ రిపబ్లిక్ పార్టి ఆద్వర్యంలో అమలాపురం వెంకటేశ్వర ప్లాజా లో సమావేశం జరిగింది.ఈసమావేశానికి సమాజికవేత్త ఉండ్రు బాబ్జి,భారతీయ రిపబ్లికన్ జాతీయకార్యదర్శి డి.బి.లోక్ అద్యక్షత వహించారు. ఈసమావేశంలో హాజరైన సంఘలవారు మాట్లాడుతూ ఈసంఘటనకు బాధ్యులైన ఎస్.ఐ ను ఉద్యోగంనుండి తొలగిస్తూ ఎస్.సి,ఎస్.టి కేసు నమోదుచేసి అరెస్టుచేయాలని డిమాండ్‌చేసారు. అలాగే ఈసంఘటనకు కారణమైన లక్ష్మీనరసమ్మకూపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈసమావేశంలో పౌర హక్కుల సంఘం నాయకులు జిలేల మనోహర్,అమలుదాసు బాబురావు,డిబిఎమ్ఎస్ నాయకురాలు కొంకి రాజామణి,పచ్చిమాల వసంతకుమారి,సి.పి.ఐ నాయకులు కె.ఎస్.బాలు,పిడిఎస్ నాయకులు రేవుతిరుపతిరావు,ఆటోయూనియన్ నాయకలు ధుక్కుపాటి సూర్యనారాయణ,ఉండ్రు శ్యామల రావు,కాటూరి రామూర్తి,పెనుమాల చిట్టిబాబు, ఉల్లుంగి సత్తిబాబు,ములపర్తి వెంకటేశ్వర్రావు, నాతి శ్రీను,గెడ్డం ఖాతాకుమారి,నాగవరపు శ్రీను,కుంచె అర్జునకుమార్,తదితరలు పాల్గొని సంఘటనను ఖండించారు.

# కొండవాలు ప్రాంతంలో నీటి సమస్యకు కృషి



విశాఖపట్నం : 37 వార్డ్ పరిధిలో గల శ్రీనివాస్ నగర్ గ్రామం లో నగర వికాసం (నగర దర్శిని ) కార్యక్రమం 37 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు అధ్వర్యం లో జరిగినది . ఈ కార్యక్రమం లో ముందు గా స్వర్గీయ అన్న నందమురి తారక రామారావు చిత్రపటానికి పూలమల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో గతకొన్ని రోజుల క్రితం జరిగిన నగర వికాసం కార్యక్రమం లో స్థానిక ప్రజలకు గల సమస్య లు అడిగితెలుసుకున్నారు. కొండవాలు ప్రాంతం కావటం తో ప్రజలకు నీటి సమస్య ఉందని అక్కడి ప్రజలు తెలియజేయగా వెంటనే గంకల అప్పారావు స్పందించి జీవీఎంసీ అధికారులదృష్టికి తీసుకువెళ్లగా వారు బోరింగ్ మంజూరు చేసిబోరింగ్ వేశారు, ఈ రోజు ముందుగా ఆ బోరింగ్‌ను గంకల అప్పారావు చేతుల మీదుగా ప్రారంభం చేయించారు స్థానిక ప్రజలు .అనంతరం ప్రజలు, మరియు వెంగమాంబ డ్వాక్రా మహిళాసంఘాల ప్రజలు గంకల అప్పారావు సన్మానం చేసి పూలమాలలతో సత్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రజల ప్రేమ అభిమానాలు ఉన్నతవరకు తెలుగుదేవం పార్టీ 37 వార్డ్ లో రెపరెప లాడుతూనే ఉంటుందని ,ప్రజల అభిమానం తో ను, మద్దతు తో ను తెలుగుదేశం పార్టీ అధిక మెజారిటీ తో గెలుపొందుతుందని ఇలాగే ప్రజలకు సేవచేయటానికి తెలుగుదేశం పార్టీ నిర్మొహమాటం గా ముందంజలో ఉంటుందని తెలియజేసారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం వారు అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు సద్వినియోగపరచుకోవాలని తెలియజేసారు. డ్వాక్రా సంఘాలకు 10,000 కోట్లు పసుపుకుంకుమ కింద ఇస్తున్నారని ,ప్రతి ఒక్క డ్వాక్రా సభ్యురాలికి 10,000 రూపాయల మేర రాష్ట్రము లోని 86 ,79 ,129 మందికి ప్రయోజనం చేకూరింది . మన జిల్లా లో 546 కోట్ల రూపాయలు మేర 6 ,80 ,553 మందికి డ్వాక్రా రుణ మాఫీ అయిందని తెలియజేసారు.

రానున్న ఎన్నికలలో మనరాష్ట్ర ముఖ్యమంత్రి గా తిరిగినారా చంద్రబాబు నాయుడు ఆశీర్వాదించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఆవల నారాయణస్వామి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, స్థానికపెద్దలు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఉచిత కృతిమ అవయవాల శిభిరం

అమలాపురం,: అఖిల భారత అగర్వాల్ సమ్మేళన్,ఆంధ్రప్రదేశ్ ,రాజస్థాన్ సాంస్కృతిక మండల్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 17న విశాఖపట్నంలో కృతిమ కాళ్ళు, చేతులు ఉచితంగా అమర్చే శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వికలాంగ్ మహాసంఘటన్ ఒకప్రకటనలో తెలిపింది.ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్,మహావిశాఖ నగరపాలక సంస్థ,రాష్ట్ర దివ్యాంగులు,వృద్దుల సంక్షేమశాఖ,ప్రేమ ఆసుపత్రి సహకారంతో ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవికలాంగ్ మహాసంఘటన్ అధికార ప్రతినిది నిమ్మకాయల సురేష్ తెలిపారు.ఈశిభిరంలో శ్రీకాకుళం, విజయనగరం,విధాఖపట్నం,తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన దివ్యాంగులకు సేవలు అందిస్తామని సురేష్ తెలిపారు.ఇందుకోసం సెప్టెంబర్ 28,29 తేదిలలో విశాఖలో,30న రాజమండ్రిలోని వైజంక్షన్‌లోని ఆనం రోటరీ హాల్,అక్టోబర్ 1న పాడేరులోని ఇంధ్రవనవాసి కళ్యాణ ఆశ్రంమంలో,2న అరకులోని విజ్ఞాన భారతి బి.వి.కె.హైస్కూల్లో,3న శ్రీకాకుళంలోని నగరపాలక సంస్థ కార్యాలయం వెనుక టౌన్ హాల్ల్,4న విజయనగరం తోషినివాల్ భవన్‌లో శిబిరాలు నిర్వహించి దివ్యాంగులను ఎంపిక చేసి,వారికొలతలు తీసుకుంటారని అన్నారు. నవంబర్10నుంచి16వరకు విశాఖ ఆర్.ఎస్. ఎం.లో కృతిమ అవయవాలు తయారుచేస్తారని, 17వతేదిన వాటికి అందజేస్తారని తెలిపారు. దివ్యాంగులకుభోజన సదుపాయంతో పాటు అవసరమైనవారికి వసతి కూడ కల్పిస్తా మన్నారు. ఆయా జిల్లాలో ఉన్న దివ్యాంగులు స్థానికంగా ఉండే కో-ఆర్డినేటర్ వద్ద తమ పేర్లు నమోదుచేసుకోవాలని సూచించారు.పేర్లు ముందుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. పేర్లు నమోదు చేసుకోదల్చినవారు 96188 01100,96769 92222,94405 11117 నెంబర్లు సంప్రదించాలని తెలిపారు.ఈనమోదు కొరకు అభ్యర్ధులు వారు ఆధార్ కార్డు,రేషన్‌కార్డు, సదరన్ మెడికల్ సర్టిఫికెట్ రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలుతీసుకుని వెళ్ళగలరు.

## నేడు ఛలో అమలాపురం

రావులపాలెం: ఇటీవల కులదురహంకార హత్యలు పెచ్చు మీరుతున్న నేపధ్యంలో పోరు దీక్ష పేరుతో చేయ తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోరుదీక్ష కార్య నిర్వాహక కమిటీ సభ్యులు పమ్మి అమృతరావు పిలపునిచ్చారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ కుల దురహంకారానికి బలైన ప్రణయ్ మొదటివాడుకాదు చివరివాడు కావాలని నినాదంతో ఈ నెల 22 న అమలాపురం హైస్కూలు ప్రాంగణంలో తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు, విద్యార్ది సంఘ ప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు, తమసందే సాలు ఇస్తారని, దీనిపై కవి సమ్మేళనం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు అధిక సంఖ్యలో దళిత సంఘాలు పాల్గొని అమూల్యమైన అభిప్రాయాలు తెలియజేసి అంబేద్కర్ కలలు కన్న కుల వివక్షత లేని, కుల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరుదీక్ష కార్యవర్గ సభ్యులు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం 'వర్సిటీ అంతర్ కళాశాలల కబాడీ పోటీలు ప్రారంభం



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రీడాల బాగంలో శుక్రవారం గీతం విశ్వవిద్యాలయం కోడిరామకృష్ణ ఇండోర్ స్టేడయంలో కబ్బడీ (పురుషల) పోటీలను గీతం విశ్వవిద్యాలయం ప్రో-వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ పోటీలలో గీతం విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, సైన్స్, దంత వైద్య కళాశాల, మేనేజ్‌మెంట్ కళాశాలల జట్లతో పాటు హైదరాబాద్, బెంగళూరులకు చెందిన గీతం కబ్బడి జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, సైన్స్ అస్టిటెంట్ ప్రిన్స్‌పాల్ ప్రొఫెసర్ కె.రాజగోపాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఇన్‌ఛార్జి డైరక్టర్ కె.రామకృష్ణారావు, అసిస్టెంట్ డైరక్టర్ శ్రీనివాస్, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు. గీతం విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలకు చెందిన 150 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు.

# కార్నియా లోపం కారణంగా అంధత్వం



విశాఖపట్నం : భారత దేశంలో 18 మిలియన్ల మంది అంధత్వంలో బాధపడుతున్నారని, అందులో రెండు మిలియన్ల మంది కార్నియా లోపం కారణంగా అంధత్వానికి లోనవుతున్నారని విభారత్ ట్రస్టు చైర్మెన్, సామాజ సేవకులు ఆరిశెట్టి శ్రీరామ్మూర్తి పేర్కొన్నారు. అంధత్వంతో బాధపడుతున్నవారిలో 60శాతం మంది 12ఏళ్లలోపు పిల్లలు కావడం ఎంతో ఆందోళన కలిగించే విషయమన్నారు. అయితే వారికి నేత్రదానం చేసిన వారి నుంచి కార్నియాలు సేకరించి వారికి మోహిసిన్ ఐ బ్యాంకు ద్వారా వారికి ఆపరేషన్లు నిర్వహించి కంటిచూపును కలిగించే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు.

ఈ సందర్భంగా ఓ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాలరు. మోహిసిన్ ఐబ్యాంకు 2001లో ఏర్పాటైన దగ్గర నుంచి 7777 కార్నియాలు సేకరిచి 4404 మందికి వాటిని అమర్చి వారికి చూపు వచ్చేందుకు సహాయ పడుతున్నట్టు వివరించారు. దేశంలోని ప్రతీ ఏడాది రెండు లక్షల కార్నియాలు అవసరం కాగా 2017-18లో 69846 మాత్రమే సేకరణ జరిగిందని, అందులో మోహిసిన్ ఐబ్యాంకు 1131 కార్నియాలు సేకరించి అవసరమైన వారికి వాటిని అందజేస్తున్నట్టు తెలియజేశారు.

అయితే ప్రభుత్వం ఆగస్టు 28 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకూ నేత్రదాన దినోత్సవాలు చేయడానికి నిర్ణయించిందని, ఈ క్రమంలోనే తమ ఐ బ్యాంకు ద్వారా నేత్రదాన ఆవశ్యకతను ప్రజలకు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఎవరైనా నేత్రాలు దానం చేయడానికి ముందుకు వస్తే వారి మరణం తరువాతే వారి నుంచి నేత్రాలను తీసుకోవడం జరుగుతుందని, అయితే నేత్ర దాత మరణించిన 8గంటల లోపు విషయాన్ని ఐబ్యాంకుకి తెలియజేస్తే వైద్యసిబ్బంది వచ్చి కార్నియాలు సేకరించి బ్యాంకు తరలిస్తారని పేర్కొన్నారు.

మరణించిన తరువాత మ్రుతదేహాలు మట్టిలో కలిసిపోయేకన్నా, వారి ద్వారా సేకరించిన నేత్రాలు గానీ, కార్నియాలను కాని వేరొకరి అమర్చి ఇద్దరికి చూపు ప్రసాదించాలనే ప్రధాల లక్ష్యంతో నేత్రదానంపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు.

ప్రతీ సంవత్సరం అక్టోబరు 2వ గురువారం ప్రపంచ ద్రుష్టి దినోత్సవం సందర్భంగా కూడా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

ఈ మంచి కార్యక్రమంలో మనసున్న దాతలు పాల్గొని వారి మరణాంతరం వారి చూపు ప్రపంచాన్ని చూసే విధంగా నేత్రదానానికి ముందుకు రావాలని శ్రీరామ్మూర్తి కోరుతున్నారు. మరిన్ని వివరాలకు విశాఖ ఆరిలోని మోహిసిన్ ఐబ్యాంకు, ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి లో గాని, 9246624000, 9440821919, 8977124000లోగా సంప్రదించి నేత్రదానానికి ఆమోదం తెలియజేయాలని కోరుతున్నారు

# 5 వేల మందితో డోర్ టు డోర్ సర్వ లెన్స్

- జీవీఎంసీ పరిధిలో 5 లక్షల 80 వేల గృహాలను సందర్శించనున్న సిబ్బంది
- దోమల నియంత్రణ పై అవగాహన, దోమల బ్రీడింగ్ నాశనానికి చర్యలు
- ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి - జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం : ప్రజల్లో దోమల నియంత్రణపై అవగాహన, ఇళ్లలో దోమల బ్రీడింగ్ కేంద్రాలను గుర్తించి నాశనం చేసేందుకు రేపు, ఎల్లుండి రెండు రోజులపాటు జివిఎంసి పరిధిలో డోర్ టు డోర్ సర్వ లెన్స్ నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సుమారు 5 వేల మంది సిబ్బంది జివిఎంసి పరిధిలోని ఐదు లక్షల 80 వేల గృహాలను ఈ రెండు రోజుల పాటు సందర్శిస్తారని ఆయన తెలిపారు. శుక్రవారం శ్రీహరిపురం హెల్త్ సెంటర్లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా దోమల పై దండయాత్ర కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ పరిధిలో నిర్వహించే ఈ రెండు రోజుల ప్రత్యేక డ్రైవ్ ను విజయవంతం చేసేందుకు ప్రజలంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంటి లోపల దోమల బ్రీడింగ్ కేంద్రాలను గుర్తించేందుకు ఈ సిబ్బంది ఇళ్లలో కూడా తనిఖీలు నిర్వహిస్తారన్నారు. వీరందరికీ జివిఎంసి కమిషనర్ అధికారపూర్వకంగా లెటర్లను అందజేశారని, అనుమానం ఉంటే ఈ లేఖలు చూచిన తదుపరి ఇళ్లల్లోకి వారిని అనుమతించాలని ఆయన తెలిపారు. ఈ సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి తనిఖీలు నిర్వహిస్తూ , దోమల పై సమరం అనే స్టిక్కర్ ను ఆయా ఇళ్లకు అంటి ఇస్తారని ఆయన తెలిపారు.

గత కొన్ని రోజు నుండి జిల్లాలో తీసుకుంటున్న పటిష్టమైన చర్యల ఫలితంగా జ్వరాలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 12 లక్షల గృహాలను ఆరోగ్య, పారిశుధ్య సిబ్బంది సందర్శించడం జరిగిందని ఆయన తెలిపారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది 55 శాతం వరకు మలేరియా కేసులు తగ్గాయన్నారు. అయితే జులై, ఆగస్టు మాసాల్లో వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా డెంగ్యూ జ్వరాలు పెరిగాయన్నారు. ఇప్పటివరకు సుమారు రెండువేల డెంగ్యూ జ్వరాలను గుర్తించామన్నారు. సకాలంలో వైద్య సేవలు అందడం వల్ల డెంగ్యూ జ్వరాలు చాలావరకు తగ్గాయన్నారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ జివిఎంసి కమిషనర్ ఎం. హరి నారాయణన్ తో కలిసి 46 వార్డు లోని పిలక వాని పాలెం వెళ్లి డెంగ్యూ జ్వరానికి గురై చికిత్స పొందుతున్న బాలుని పరామర్శించారు. అతని తల్లిదండ్రులతో మాట్లాడుతూ కేజీహెచ్లో వైద్య సేవలు ఏవిధంగా అందజేశారో ఆరా తీశారు. ఇంటి పరిసరాలను పరిశీలించారు.

అనంతరం శ్రీహరిపురం లోని జివిఎంసి హెల్త్ సెంటర్ ను సందర్శించి అక్కడ రోగులకు అందజేస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. కేవలం నాలుగు డెలివరీ కేసులు మాత్రమే ఆ ఆసుపత్రిలో నమోదు కావడాన్ని గుర్తించిన కలెక్టర్ వైద్యాధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మీ పనితీరుకు దర్పణం పడుతుందని అన్నారు. రెడ్ క్రాస్ నిర్వహణలో ఉన్న ఆ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగు కాకుంటే సిబ్బందిని తొలగించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తిరుపతి రావు, జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్, జిల్లా మలేరియా అధికారి మని ఇతరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.



# నవ్వుకోవడానికి రండి!



పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమిది. తెలుగులో నాకు మంచి పేరు తీసుకొస్తుందనే నమ్మకముంది అని చెప్పింది రాయ్‌లక్ష్మీ. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం వేర్ ఈజ్ వెంకటలక్ష్మి. రామ్‌కార్తిక్, పూజిత పొన్నాడ నాయకానాయికలుగా నటిస్తున్నారు. కిషోర్‌కుమార్(లడ్డా) దర్శకుడు. ఎం.శ్రీధర్‌రెడ్డి, హెచ్.ఆనంద్‌రెడ్డి, ఆర్కేరెడ్డి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని సారథి స్టూడియోలో వేసిన సెట్‌లో శేఖర్ మాస్టర్ సారథ్యంలో రాయ్‌లక్ష్మీపై పాపా నీకు ఏదంటే ఇష్టం.. అంటూ సాగే గీతాన్ని చిత్రీకరిస్తున్నారు. బుధవారం లోగోను చిత్రబ ృందం విడుదలచేసింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో సాగే కామెడీ థ్రిల్లర్ చిత్రమిది. నవ్వుకోవడానికి ప్రేక్షకులు ఈ సినిమాకు రావాలి. రాయ్‌లక్ష్మీ పాత్ర చుట్టూ ఈ కథ సాగుతుంది. ఆమెపై చిత్రీకరిస్తున్న మాస్ పాట ప్రధానాకర్షణగా నిలుస్తుంది అని తెలిపారు. 70 శాతం చిత్రీకరణ పూర్తయింది. అమలాపురంలో జరిగే తదుపరి షెడ్యూల్‌తో సినిమా పూర్తవుతుందని, దీపావళి రోజున సినిమాను విడుదలచేస్తామని నిర్మాతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రామ్‌కార్తిక్, పూజిత, శేఖర్‌మాస్టర్ పాల్గొన్నారు.

# తండ్రీకొడుకుల కథ



రాజేంద్రప్రసాద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం బేవర్స్. రమేష్ చెప్పాల దర్శకుడు. సంజోష్, హర్షిత నాయకానాయికలుగా నటిస్తున్నారు. పొన్నాల చందు, డా.ఎం.ఎస్. మూర్తి, ఎం. అరవింద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 5న విడుదలకానుంది. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రులను అర్థం చేసుకోలేని పిల్లలు మాత్రమే బేవర్స్ కాదు..పిల్లలను అర్థం చేసుకోని తల్లిదండ్రులు కూడా బేవర్స్‌గా నిలుస్తారన్నదే ఈ చిత్ర కథ. సామాజిక స్ప ృహతో కూడిన కథాంశమిది. మంచి సినిమాలో నటించాననే త ృప్తిని మిగిల్చింది అని తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ వాణిజ్య విలువలతో పాటు అంతర్లీనంగా మంచి సందేశం ఉన్న చిత్రమిది. సుద్దాల అశోక్ తేజ సాహిత్యాన్ని అందించిన తల్లి తల్లి నా చిట్టి తల్లి.. అనే గీతం చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. హీరోహీరోయిన్లు కొత్త వారైనా అద్భుతంగా నటించారు. మీ శ్రేయోభిలాషి చిత్రానికి కథారచయితగా పనిచేసిన రమేష్ ఈ చిత్రాన్ని హ ృద్యంగా తెరకెక్కించారు అని తెలిపారు. తండ్రీ కొడుకుల కథ ఇదని దర్శకుడు చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం: సునీల్ కశ్యప్.

# హిప్పీజిగా మూవీ ఖరారు



ఆర్.ఎక్స్ 100 చిత్రంతో మంచి విజయాన్ని దక్కించుకున్నారు హీరో కార్తికేయ. ఈ సినిమా తర్వాత ఆయన కథానాయకుడిగా వి. క్రియేషన్స్, ఏషియన్ సినిమాస్ పతాకాలపై ఓ చిత్రం రూపొందనున్నది. కలైపులి.ఎస్. థాను నిర్మాత. టి.ఎన్. క ృష్ణ దర్శకుడు. శుక్రవారం కార్తికేయ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ చిత్రానికి హిప్పీ అనే టైటిల్‌ను ఖరారు చేశారు.

దర్శకుడు మాట్లాడుతూ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇది. ఆద్యంతం వినోదభరితంగా సాగుతుంది. సమకాలీన పరిస్థితులకు అద్దంపడుతూ సహజంగా ఉంటుంది. అక్టోబర్ నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. గత చిత్రానికి భిన్నంగా కార్తికేయ ఇందులో కనిపిస్తారు. కథానుగుణంగా సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉంటారు. త్వరలో వారిని ఎంపికచేస్తాం అని తెలిపారు. 1985 నుండి తమిళంలో ఎన్నో విజయవంతమైన చిత్రాల్ని నిర్మించామని, తెలుగులో స్ట్రెయిట్ సినిమా చేయాలనే మా ప్రయత్నం ఇన్నాళ్లకు నెరవేరనుందని కలైపులి ఎస్ థాను చెప్పారు.

సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో కనిపించే సంఘటనలన్నీ ఈ సినిమాలో ఉంటాయని, ఆర్.ఎక్స్ 100 తర్వాత తన కెరీర్‌లో మరో పెద్ద సక్సెస్‌గా నిలుస్తుందనే నమ్మకముందని కార్తికేయ చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: ఆర్.డి. రాజశేఖర్, సంగీతం: నివాస్ కె ప్రసన్న, ఎడిటింగ్: ప్రవీణ్ కె.ఎల్, స్టంట్: దిలీప్ సుబ్బరాయన్.

# వర్జీనియా సిటీలో డాక్టర్ మూర్తికి ఘనస్వాగతం



సాగర్‌నగర్ : అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర శాసనమండలి సభ్యుడు, గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి వర్జీనియా నగరంలో ఘన స్వాగతం లభించింది. గురువారం వర్జీనియాలోని ప్రవాస భారతీయులు, గీతం పూర్వ విద్యార్థుల సంఘం అద్యక్షుడు డాక్టర్ టి.సుధాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి, డాక్టర్ యార్లగడ్ల లక్ష్మీప్రాసాద్‌లను సన్మానించారు.

అమెరికాలోని వివిధ సంస్థలకు చెందిన గీతం పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అక్టోబర్ 6వ తేదీన అమెరికాలోని మిలిపిటస్ లో జరగనున్న గీతం అలుమినీ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (గానం) పూర్వవిద్యార్థుల సమావేశంలో డాక్టర్ మూర్తి ముఖ్య అతిధిగా హాజరుకానున్నారు.

## 'వ్యవస్థలను మేనేజ్ చేయడంలో ఆయన దిట్ట'

### బొత్స సత్యనారాయణ

హైదరాబాద్: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రాజకీయ లబ్ధి కోసమే బాబ్లీ కేసును ఉపయోగించుకుంటున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబుపై అనేక కేసులు ఉన్నాయని.. వాటిపై స్టేలు ఎలా తెచ్చుకున్నారని ప్రశ్నించారు. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో ఆయన దిట్ట అని అభివర్ణించారు. కింది స్థాయి నుంచి ఢిల్లీ వరకు చంద్రబాబుకు చుట్టాలేనని తెలిపారు. చిన్న కేసును పట్టకుని రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు.

కోర్టు నోటీసులు వచ్చినప్పుడు ఎవరైనా హాజరుకావాల్సిందేనని వివరించారు. రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు దేనికైనా వెనుకాడరని ఎద్దేవ చేశారు.

కాంగ్రెస? హయాంలేనే బాబ్లీ కేసు నమోదయిన విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ఏదోవిధంగా రాజకీయం చేయడం ఆయనకు అలవాటైందని దుయ్యబట్టారు. చట్టం ద ృష్టిలో అందరూ సమానమనే విషయాన్ని గుర్తుంపెట్టుకోవాలని హితబోద చేశారు. తమ పార్టీని, బీజేపీకి ఆపాదించడం కూడా రాజకీయమేనని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ఎప్పుడూ రాష్ట్ర ప్రయోజనాల కోసమే పోరాడుతుందని స్పష్టం చేశారు.

# ఈనెల 30న నాణేలు, స్టాంపులు, కరెన్సీ ప్రదర్శన

విశాఖపట్నం: ఈనెల 30వతేదీన ఆదివారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాధవధారకు చెందిన మానవసేవే మాధవసేవ అసోసియేషన్ మరియు ది న్యూమిస్ మేటిక్ మరియు ఫిలాటిక్ సొసైటీ ఆఫ్ విశాఖపట్నంల సంయుక్త ఆధ్వర్యాన బాలలు, పెద్దల్లో సృజనాత్మకతను పెంచేలా అతి విలువైన స్టాంపులు, నాణేలు, కరెన్సీ నోటు ప్రదర్శన మాధవధార మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూలు నందు ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సనపల భాను ప్రకాష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుల చేశారు.

ఈ మెగా స్టాంపులు, నాణేలు, కరెన్సీ నోట్ల ప్రదర్శనలో నగర ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వైసీపీలోకి పలువురి చేరిక

అనంతపురం: పట్టణంలోని నాగిరెడ్డి కాలనీలో నివాసముంటున్న వా ర్డు మాజీ సభ్యుడు రాముడుయాదవ్ వైసీపీలో చేరారు. పెన్నానది తీరాన గల వీరా ఫంక్షన్ హాలులో గురువారం పలువురు వైసీపీ అనంతపురం పార్ల మెంట్ ఇన్‌ఛార్జ్ పీడీ రంగయ్య, గుంతకల్లు సమన్వయకర్త వై. వెంకట్రామిరెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు.

పట్టణంలోని నాగిరెడ్డి కాలనీ నుంచి ఫంక్షన్ హాలు వరకు ర్యాలీ నిర్వహించారు. పీడీ రంగయ్య, వై వెంకట్రామిరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులు, పట్టణ, రూరల్ కన్వీనర్లు బొల్లు వెంకట్రామిరెడ్డి, నారాయణరెడ్డి, కు మ్మెత బసవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబరులో వడ్డీరేట్లు యథాతథమే..!

ముంబయి: అక్టోబరులో జరగబోయే ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీరేట్లను యథాతథంగా ఉంచే అవకాశాలున్నాయని జపనీస్ బ్రోకరేజ్ సంస్థ నోమురా అభిప్రాయపడింది. వడ్డీరేట్లు పెంచేందుకు రూపాయి బలహీనత అనే ఒక్క కారణం మాత్రమే సరిపోదని నోమురా తన నివేదికలో పేర్కొంది. ద్రవ్యోల్బణ లక్ష్యాలను చేరేందుకు ఆర్‌బీఐ వడ్డీరేట్లను పెంచుతూ ఉంటుంది. అయితే రూపాయి బలహీనత, ముడిచమురు ధరలు పెరిగాయి అనే కారణాలు చూపి వడ్డీరేట్లను పెంచలేరు. ఆగస్టు ద్రవ్యోల్బణ గణాంకాలు సాను కూలంగా ఉన్నాయి. రిటైల్ ద్రవ్యోల్బణం 4.17శాతం నుంచి 3.69శాతానికి తగ్గింది అని నోమురా తెలిపింది. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జరిగే ద్వైమాసిక సమీక్షలో వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతుందని ఆర్థికవేత్తలు కూడా అంచనా వేస్తున్నట్లు పేర్కొంది.

# అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలక వ్యాఖ్యలు

### మేమేమి మనుషులను తినే పులులం కాదు : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అక్రమ మైనింగ్ పట్ల ప్రభుత్వ నిస్సహాయత సరికాదని ప్రభుత్వంపై సుప్రీం ధర్మాసనం మండిపడింది.

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్ జరుగుతోందని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శర్మ వేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం విచారించింది. అక్రమ మైనింగ్ జరుగుతున్నా ప్రభుత్వమే చోద్యం చూస్తే ఎలా అని మొట్టికాయలేసింది. సుప్రీం కోర్టులో కేసు ఉందనగానే ప్రభుత్వం భయపడుతుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మేమేమి మనుషులను తినే పులులం కాదంటూ ఏపీ ప్రభుత్వ తీరుపై మండిపడింది.

ఎవరో ఏదో చేస్తారని ప్రభుత్వమే భయపడితే ఎలా అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కాగా గుంటూరు జిల్లాలోని గురజాల వంటి ప్రాంతాల్లో టీడీపీ అక్రమంగా మైనింగ్ చేస్తోందంటూ ప్రతిపక్షం వైఎస్సార్ సీపీతో సహా పలు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే.

## మొహర్రం మతసామరస్యానికి వేదికగా నిలుస్తోంది

- ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకోసం శక్తివంచన లేకుండా ప్రయత్నించడమే ఇమామ్ హుస్సేన్ త్యాగానికి అసలైన నివాళి
- కొండపల్లి కటికల పీర్ల పంజా వద్ద ప్రత్యేక ప్రార్థనలో మంత్రి దేవినేని ఉమా



ఇబ్రహీంపట్నం :- ఇస్లామీయ క్యాలెండర్ ప్రకారం మొహర్రం మాసంతో కొత్త సంవత్సరం ప్రారంభమవుతుందని, ఇస్లామీయ చరిత్రలో మొహర్రం నెలకు ఒక ప్రత్యేకత ఉన్నదని ఏపీ జలవన రుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని కొండపల్లి గ్రామంలో కటికల పీర్ల పంజా మరియు మసీదులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు మంత్రి ఉమా అన్నదాన కార్యక్రమం ప్రారంభించి, స్వయంగా వడ్డించారు. ఈ సంద ర్భంగా మంత్రి ఉమా మాట్లాడు తూ, ప్రపంచానికి దైవ సందేశాన్ని తీసుకు వచ్చింది మహమ్మ ద్ ప్రవక్త అని, ప్రవక్త నిర్యాణం తర్వాత సుమారు నాలుగైదు దశాబ్దాల పాటు తొలి నలుగురు ఖలీఫాలు జన రంజకమైన ప్రజాస్వామ్య పాలన కొనసాగించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామాల్లో చావిడీలను ప్రత్యేకంగా అలంకరించి వాటిలో పీర్లను ప్రతిష్టిస్తారని, ఈ పీర్లను ముస్లింలతో సమానంగా హిందువులు దర్శించుకొని పూజలు చేస్తారన్నారు. హిందువులు మాత్రం యాత్రలోనూ పాల్గొని ముస్లింలకు సంఘీభావం తెలపడం ఓ సాంప్రదాయంగా కొనసాగుతోందన్నారు.

# అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్లపై క్రిమినల్ కేసులు

### మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరిక



విశాఖపట్నం : లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ (టీపీడీఎస్-నియంత్రణ) ఉత్తర్వు-2018 అమలు కోసం అవగాహన సదస్సులు నిర్వహిస్తామని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ సమావేశం హాలులో మంగళవారం సాయంత్రం జరిగిన రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సమావేశంలో జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రచురించిన 'అందరికీ ఆహార భద్రత ... ప్రజా పంపిణీ వ్యవస్థ బాధ్యత' బ్రోచర్, కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పుల్లారావు మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన రేషన్ డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పని దినాల్లో రేషన్ డిపోను ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మళ్లీ సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకూ తెరవాలన్నారు. లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ నిబంధనలు గత నెల 11 నుంచి అమల్లోకి వచ్చాయన్నారు. ఈ-పాస్ మిషన్‌లోని వాయిస్ ఓవర్ సదుపాయాన్ని మూసివేయడం లేదా కార్డుదారులకు అర్థం కాని భాషను వినియోగించడం, ఉద్దేశపూర్వకంగా రశీదులు ఇవ్వకపోవడం, అనధీకృత కొలత సాధనాలను వినియోగించడం వంటి అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు, డీలర్ల అథరైజేషన్ రద్దు, జరిమానా విధించనున్నామన్నారు.

మహిళా సాధికారతలో భాగంగా కుటుంబంలో 18 ఏళ్లు నిండిన మహిళ పేరున రేషను కార్డులిస్తామని మంత్రి పుల్లారావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరక్టర్ ఎ.సూర్యకుమారి, లీగల్ మెట్రాలజీ కంట్రోర్ ఇ.దామోదర్, రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యుడు కాండ్రేగుల వెంకటరమణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అక్టోబరు 15కు విచారణ వాయిదా

- చంద్రబాబు హాజరుకావాల్సిందే - తెలంగాణ ఎమ్మెల్యేలకు బెయిల్ మంజూరు

బాబ్లీ కేసుపై స్పష్టం చేసిన ధర్మాబాద్ న్యాయస్థానం

ధర్మాబాద్: బాబ్లీ ప్రాజెక్టు వ్యతిరేకంగా ఆందోళన చేసిన కేసులో విచారణను మహారాష్ట్రలోని ధర్మాబాద్ న్యాయస్థానం వాయిదా వేసింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు జారీచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్‌పైనా కోర్టులో వాదనలు జరిగాయి. ఆయన తరపున వాదనలు వినిపించిన సుబ్బారావు వాయిదా కోరారు. నోటీసులు అందుకున్న వారు ఎందుకు హాజరుకాలేదంటూ న్యాయమూర్తి ప్రశ్నించారు. దీనికి చంద్రబాబు తరపు న్యాయవాది స్పందిస్తూ.. కోర్టుకు హాజరయ్యేందుకు సమయం కోరారు. దీంతో న్యాయస్థానం కేసు విచారణను అక్టోబరు 15కు విచారణ వాయిదా వేసింది. ఈ కేసులో నోటీసులు అందుకున్న చంద్రబాబుతో సహా 16 మంది ఆ రోజు న్యాయస్థానానికి తప్పకుండా హాజరు కావాల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది. మరోవైపు ఇదే కేసులో తెలంగాణకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, ప్రకాశ్‌గౌడ్, రత్నంకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. వారి ముగ్గరికి రూ.5వేల చొప్పున జరిమానా విధించింది.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




# యూపీలో హై అలర్ట్.. 84 మంది మృతి



లక్నో : ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాన్ని విషజ్వరాలు వణికిస్తున్నాయి. ఫలితంగా యూపీలోని 6 జిల్లాల్లో ఇప్పటికే 84 మంది మరణించారు. దాంతో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రాష్ట్రంలో హై అలర్ట్ ప్రకటించింది. ముఖ్యంగా బరేలి జిల్లాలో అత్యధికంగా 24 మంది మృతి చెందగా, సమీప బుదౌన్ జిల్లాలో 23 మంది ఈ వ్యాధి బారిన పడ్డారు. ఈ వ్యాధిలో ముఖ్యంగా మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ లక్షణాలు కలగలసి కనిపిస్తున్నాయి. అందువల్ల పూర్తి స్థాయిలో వ్యాధి నివారణ జరగకపోవడంతో ఇప్పటికే 84 మంది మరణించారు. ఈ విషయం గురించి యూపీ వైద్య శాఖ మంత్రి సిద్ధార్థ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఈ వ్యాధి గురించి పూర్తిగా తెలయడం లేదు. వ్యాధి బారిన పడిన వారిలో మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫివర్ లక్షణాలు కలగలసి కనిపిస్తున్నాయి. ప్రభుత్వం వ్యాధి నివారణ కోసం తగు చర్యలు తీసుకుంటుంది. ఈ వ్యాధి ముఖ్యంగా రాజధాని చుట్టుపక్కల జిల్లాలైన బరేలీ, బుదౌన్, హరోయి, సీతాపూర్, బహ్రైచ్, షాజహాన్‌పూర్ జిల్లాలో వ్యాపించింది. ఇది ఇలా కొనసాగితే రాజధానిలో కూడా పాకే అవకాశం ఉంది. ఇప్పటికే వ్యాధి నివారణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడమే కాక అవసరమైన మందులు సరఫరా చేస్తున్నాం. దోమల నివారణ కోసం ఫాగింగ్ కూడా జరుపుతున్నాం అని తెలిపారు.

ఇంకా ఆయన మాట్లాడుతూ ఈ సమయంలో ప్రజలను కోరేది ఒక్కటే.. మీ కుటుంబ సభ్యుల్లో కానీ, బంధువులు, స్నేహితుల్లో ఎవరైనా జబ్బు పడితే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రులకు తీసుకెళ్లండి. మీడియా వారు కూడా సంయమనం పాటించాల్సిందిగా కోరుతున్నాను. అనవసరమైన పుకార్లను, వదంతులను ప్రచారం చేయవద్దని అభ్యర్థిస్తున్నాను. త్వరలోనే వ్యాధి తీవ్రత తగ్గుముఖం పడుతుందని భావిస్తున్నానని తెలిపారు. ఈ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com